కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
Published from: Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam
శుక్రవారం, హైదరాబాద్ 14.03.2023 | సంపుటి:14 | సంచిక: 341 | పేజీలు: 8 | వెల: 4.00
www.kalamnigha.com




15 నుంచి... ఒంటిపూట బడులు 2



## తెలంగాణ కీర్తిని... విశ్వ వ్యాప్తం చేయండి 2

విదేశాంగ మంత్రి జై శంకర్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన సీఎం రేవంత్



### తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు

# ఏకగ్రీవం

**కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్ ఎన్నిక**

హైదరాబాద్ మార్చి 13 (నిఘా న్యూస్) తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస › మిగతా 2లో

# తెలంగాణ బీజేపీలో.. రెడ్ల పెత్తనం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రహస్య సమాలోచనలు

- ఆ నేతలను బయటకు పంపిస్తే తప్ప అధికారంలోకి రాలేని బీజేపీ
- హిందువుల భద్రతగా ఉన్నామని భావిస్తే అధికారంలోకి ఖాయం
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తేనే అధికారానికి చేరువ అవుతాము
- కాంగ్రెస్‌తో మిలాఖత్ అయిన వారి పేర్లను త్వరలో బయట పెడతాను
- ఎంపీలు, ఎమ్మెల్సీల తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ



**ఇది నా పార్టీ, నా అయ్య పార్టీ అనేవాళ్లు చాలా మంది ఉన్నారు**

హైదరాబాద్ మార్చి 13 (నిఘా న్యూస్): పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ, నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో › మిగతా 2లో



### డీ లిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల

# జేఏసీ సమావేశం

**రేవంత్‌కు డీఎంకేఆహ్వానం**

- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడి..
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం..
- ఢిల్లీలో వెల్లడించిన సీఎం రేవంత్

న్యూఢిల్లీ మార్చి 13 (నిఘా న్యూస్) కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి › మిగతా 2లో

## నేడు పిఠాపురంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం




అమరావతి మార్చి 13 (నిఘా న్యూస్): ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం › మిగతా 2లో

# సభ అందరిదీ... స్పీకర్ సొంతం కాదు

**స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు**

**బేషరతుగా క్షమాపణలకు కాంగ్రెస్ డిమాండ్**


హైదరాబాద్ మార్చి 13 (నిఘా న్యూస్): తెలంగాణ అసెంబ్లీలో భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. తొలుత జగదీశ్‌రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడారు. 'ఈ సభ అందరిదీ.. సభ్యులందరికీ సమాన అవకాశాలు ఉన్నాయి. మా అందరి తరపున పెద్ద మనిషిగా, స్పీకర్‌గా మీరు కూర్చున్నారు. ఈ సభ మీ సొంతం కాదు' అని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా › మిగతా 2లో



# విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

**అయినా ముందు చూపుతో మిగులు విద్యుత్ సాధించా**

- సోలార్ విద్యుత్‌తో మిగులు విద్యుత్ సాధించేలా ప్రణాళిక
- విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం చంద్రబాబు



అమరావతి, మార్చి 13 (నిఘా న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ వినియోగం అన్నది అభివృద్ధికి సూచిక అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో › మిగతా 2లో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

**సమావేశాలు ముగిసేవరకు వేటు**

**జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు**

**దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క**

**ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్**



హైదరాబాద్ మార్చి 13 (నిఘా న్యూస్) మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి › మిగతా 2లో



### కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్...

# మాటల యుద్ధం

**కేసీఆర్ మరణాన్ని కోరుకున్న రేవంత్‌ను పిచ్చికుక్కతో పోల్చిన బీఆర్ఎస్**

**రాష్ట్రానికి పెద్దన్న లాంటి రేవంత్‌ను అగౌరవ పరచడం సబబు కాదన్న కాంగ్రెస్**

హైదరాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్): అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు › మిగతా 2లో

## ఇంటర్ విద్యలో కీలక మార్పులు

**మ్యాథ్స్ ఏబీ ఇక ఒకే సబ్జెక్టుగా పరిగణన**

**బోటనీ, జువాలజీ సబ్జెక్టుల విలీనం**

**ఏటా ఫిబ్రవరి చివరి వారంలోనే ఇంటర్ పరీక్షలు**

**ఏప్రిల్ 7 నుంచే ఇంటర్ తరగతులు ప్రారంభం**

**ఇంటర్ బోర్డు సమావేశంలో మంత్రి లోకేశ్ ప్రకటన**

2



గవర్నర్ ప్రసంగానికి వచ్చి...

# డుమ్మా కొట్టిన కేసీఆర్

## అసెంబ్లీలో సమస్యలపై చర్చకు రావాలన్న రేవంత్

హైదరాబాద్ మార్చి 13 (నిఘా న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడిరచారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్‌లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానెవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్.

## తెలంగాణ కీర్తిని విశ్వ వ్యాప్తం చేయండి

న్యూఢిల్లీ మార్చి 13 (నిఘా న్యూస్) రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్టాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్ మార్చి 13 (నిఘా న్యూస్) తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆదేశించారు.

## తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

› మొదటి పేజీ తరువాయి

నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాఓజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.

## నేడు పిఠాపురంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం

› మొదటి పేజీ తరువాయి

చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్ లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్టాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు.

# సభ అందరిదీ... స్పీకర్ సొంతం కాదు

› మొదటి పేజీ తరువాయి

జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ఆక్షేపించారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. స్పీకర్‌ను దూషించేలా ఆయన మాట్లాడారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జగదీశ్‌రెడ్డి మాట్లాడిన ప్రతి పదాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ శ్రీధర్‌బాబు వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జగదీశ్‌రెడ్డి ఏం తప్పు మాట్లాడారని ప్రశ్నించారు. సభలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయనడంలో తప్పులేదన్నారు. శాసనసభ అంటే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి సంబంధించినది కాదన్నారు. ఈ క్రమంలో దళిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా మండిపడ్డారు. దళితులంటే బిఆర్ఎస్‌కు పడదని, అందుకే స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సభలో గందరగోళం నెలకొంది. జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాల్సిందేనని అధికార పార్టీ సభ్యులు గట్టిగా డిమాండ్ చేసారు. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ సభను 15 నిముషాలు వాయిదా వేశారు. అంతకుముందు మంత్రి కోమటి రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య కాసేపు మాటల తూటాలు పేలాయి. పదేళ్లలో ఏమీ చేయలేని బిఆర్ఎస్..ఇవాళ కాంగ్రెస్‌ను తప్పుపడుతోందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ, రైతుభరోసాపై ప్రభుత్వం విమర్శలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కామెంట్స్‌కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రైతు భరోసా ఎప్పుడిచ్చారు,రుణమాఫీ ఎక్కడ చేశారు. ఆడపిల్లలకు స్కూటీ ఇచ్చారు. గవర్నర్ 36 నిమిషాల ప్రసంగంలో 360 అబద్దాలు చెప్పారు. ప్రతిపక్షాలు మాట్లాడుతుంటే అధికార పార్టీ నేతలు రన్నింగ్ కామెంట్రీ చేయడం మానుకోవాలని జగదీష్ రెడ్డి సూచించారు. జగదీష్ రెడ్డి కామెంట్స్ కు మంత్రి కోమటి రెడ్డి కౌంటర్ ఇచ్చారు. దళితుడిని సీఎం చేస్తామని బీఆర్ఎస్ చేసిందా మూడెకరాల భూమి ఇస్తామని ఇచ్చిందా,ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ పూర్తి చేసినవేనన్నారు. బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయిందన్నారు. ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా అమలు చేస్తాం. మీరు పదేళ్లలో చేయలేనిది,తాము 14 నెలల్లో చేశామని కోమటిరెడ్డి అన్నారు.

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ మాటల యుద్ధం

› మొదటి పేజీ తరువాయి

తెలుపగా రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.

### కేటీఆర్ హుందాగా మాట్లాడాలి: ఆది శ్రీనివాస్

కేటీఆర్ హుందాగా మాట్లాడాలని రాజకీయాల్లో హుందగా నడుచుకుంటేనే బాగుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్టేచర్ గురించి ముందు మాట్లాడిరది కేటీఆర్ అని, సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ‘‘కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్టానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి, సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. ‘హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి’’ అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

### సీఎంను అగౌరవపర్చే విధంగా హరీష్ మాటలు : బీర్ల ఐల్లయ్య

హరీష్‌రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వీళ్ళు పది సంవత్సరాలు చేయని అభివృద్ధిలో 15 నెలల్లో చేస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలుస్తలేదన్నారు. ‘మీలా దొంగ దీక్షలు చేయలేదు. పెట్రోల్ దొరికినా అగ్గిపెట్టె దొరకలేదు అనే విధంగా మేము చేయలే. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.. నోరు అదుపులో పెట్టుకో. మీ బలుపు, వాపు మీ దగ్గరే పెట్టుకోండి. హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయి. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఇది చూసి ఓర్వలేకే దిగజారుడు రాజకీయాలు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి’ అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.

### సీఎం పదవి పరువుతీస్తున్న రేవంత్ : పాడి కౌశిక్ రెడ్డి

ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ సీఎం పదవి రేవంత్ రెడ్డి తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. ఇలానే మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్లు వదలకపోతే రైతులను తీసుకొని తాను రోడ్డెక్కుతా అని హెచ్చరించారు. కేసీఆర్ కంటే గొప్ప పాలన చేసే ప్రయత్నం చేయాలి కానీ ఇలాంటి పరిస్థితులు రాకూడదన్నారు. 15 నెలల స్కాంగ్రెస్ పాలన.. 15 నెలలు 15 స్కాములు జరిగాయన్నారు. ఈ స్కాంగ్రెస్ పాలలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్

› మొదటి పేజీ తరువాయి

బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు `సభ అందరిదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని, అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడిరది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు.

## విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

› మొదటి పేజీ తరువాయి

రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019`24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారి పోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు.గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ అప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి

## తెలంగాణ బీజేపీలో... రెడ్ల పెత్తనం

› మొదటి పేజీ తరువాయి

ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌క ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకు పోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతా వివిధ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని, వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్న రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

## ఇంటర్ విద్యలో కీలక మార్పులు

అమరావతి మార్చి 13 (నిఘా న్యూస్) ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. మంత్రి లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇంటర్ మ్యాథ్స్ ఎబి ఒకే స్జబెక్ట్‌గా, బోటనీ, జువాలజీ ఒకే స్జబెక్ట్‌గా పరిగణించాలని నిర్ణయించారు. ఇకపై ఏటా ఫిబ్రవరి చివరి వారం నుంచే ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. జూనియర్ కాలేజీల్లో ఎం బైపీసీ కోర్సుకు అనుమతిచ్చారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను తయారు చేసేందుకు 2025 26 విద్యా సంవత్సరం నుంచి క్యాలెండర్‌లో మార్పులు చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి, జూన్ 1వ తేదీకి బదులుగా ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ కళాశాలలు ప్రారంభమవుతాయని లోకేశ్ తెలిపారు. జూన్ 1కి బదులుగా ఏప్రిల్ 7 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశాలు జరగనున్నాయని చెప్పారు. 202526 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలు మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహించనున్నట్లు వెల్లడిరచారు. విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలకు మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అమరావతి అసెంబ్లీలోని పేషిలో మంత్రి లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఇంటర్మీడియట్‌లో విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కాలేజీల వైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను తయారు చేసేందుకు 2025 26 విద్యాసంవత్సరం నుంచి క్యాలెండర్‌లో మార్పులు చేపట్టారు. 202526 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలను మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు.

# వైభవంగా సత్యనారాయణ స్వామి వార్షికోత్సవాలు

### హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



**రామంతపూర్, మార్చి 13 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వార్షికోత్సవాలకు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విచ్చేసి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రభాకర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, మేడ్చల్ మల్కాజ్గిరి ఓబీసీ ప్రధాన కార్యదర్శి రేవు నరసింహ కురుమ, నందకిషోర్ యాదవ్, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, ఉలుగొండ నారాయణదాసు, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలుగుల అంజయ్య పటేల్, నాగేష్ గుప్తా, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, బొడ్డుపల్లి భీమ్, బొడ్డుపల్లి లింగం, జ్ఞానేశ్వర్, వెంపటి శ్రీనివాస్, జెక్క పర్వతాలు, శీలం సుధ, డివిజన్ నాయకులు దేవాలయ కమిటీ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్ష్మీ నారాయణ కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, మార్చి 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ లోని లక్ష్మీనారాయణ కాలనీ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. కాలనీల్లోని మహిళలందరూ ఒక చోటకి చేరుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. లక్ష్మీనారాయణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లూకాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు, మధు బాబు, సురేందర్ రెడ్డి , చిన్నా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజ్, శ్రీధర్, ప్రసాద్, పూర్ణచంద్రా రెడ్డి,మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ప్రతిభ,లక్ష్మి పుష్ప, పుష్పలత, సత్యవతి, శ్వేత, స్వాతి, అనురాధ, భార్గవి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ డీజీపీని కలిసిన ఎమ్మెల్యే నాయిని

### కేయూ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



**వరంగల్, మార్చి 13 (నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా కొత్తగా ఏర్పాటు జరుతున్న కాలనీల కోసం నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ని కోరారు. ఈ మేరకు హైదరాబాద లో కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల భద్రత దృష్ట్యా శాయంపేట వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కే యూ సి కాకతీయ యూనివర్సిటీ సర్కిల్ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు సంబదించి స్థానిక శాసన సభ్యుడిగా ప్రజా అవసరాల దృష్ట్యా కేయుసి పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తన లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే లేఖపై డీజీపీ సానుకూలంగా స్పందించారు.

# సాంప్రదాయ పద్ధతుల్లో హెూలీని జరుపుకోవాలి

### సిద్దిపేట సిపి డాక్టర్.బి.అనురాధ



**సిద్దిపేట, మార్చి 13 (నిఘా న్యూస్):** ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నేడు హెూలీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చట్టరిత్య నేరమని తెలియజేశారు. జిల్లా ప్రజలు సహజ సిద్ధమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై వాహనాలపై రంగులు రంగు నీళ్లు చల్లకూడదు అన్నారు.

# స్మశాన వాటికలకు, పార్కులకు నిధులు కేటాయిస్తాం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చిలుకానగర్, మార్చి 13 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లో నీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై కలిసి కార్పోరేటర్ బన్నాల గీతతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ పార్కులో కాంపౌండ్ వాల్ పెయింటింగ్, బెంచీలు, గార్డెన్ గ్రాసింగ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి గ్రేవ్ యార్డ్ లో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్, గ్రేవ్ యార్డ్ ఫ్లోరింగ్, స్టోర్ రూమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లోని అన్ని పార్కులకు, గ్రేవ్ యార్డ్ లలో మౌలిక సదుపాయాల కొసం ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అన్ని గ్రేవ్ యార్డ్ లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, డివిజన్లోని అన్ని పార్కులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పార్కుల అభివృద్ధి, ఓపెన్ జిమ్ ల ఏర్పాటు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బాలాజీ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుమ్మరి సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు డివిజన్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా బూర్గుల రామకృష్ణారావు జయంతి వేడుకలు

### లక్షీదేవిపల్లి రిజర్వాయర్ కు బూర్గుల పేరు పెట్టాలని డిమాండ్



**షాద్ నగర్, మార్చ్ 13 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మొదటి ముఖ్యమంత్రి, బహుభాషా కోవిదుడు బూర్గుల రామకృష్ణారావు 126 వ జయంతిని పురస్కరించుకొని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో షాద్ నగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నేత పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్ర తొలి చివరి ముఖ్యమంత్రి మన ప్రాంతం వాడు కావటం మనకు గర్వకారణం అని, ఆయన హయాంలో సీలింగ్ చట్టం తేవటం చాలా గొప్ప విషయం అన్నారు. ఆనాటి పాలకుల స్వార్థ రాజకీయాలకు బలైన నాయకుడు అని, ఆయన గ్రామానికి పాలకులు అభివృద్ధిని మర్చిపోయారని అన్నారు. ఈ నియోజకవర్గంలో నిర్మించబోయే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయ సాధనలో అందరం భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేత శ్రీను నాయక్, మాజీ జడ్పీటీసీ పంది వెంకట్రామిరెడ్డి,కార్మిక నేత పినపాక ప్రభాకర్, మాజి వైస్ ఎంపీపీ మాచారం మౌనిక హరికృష్ణ గౌడ్, ఉద్యమ కారులు శ్రీనాథ్, దిలీప్ కుమార్, జాంగారి నర్సింలు, శ్రీనివాస రెడ్డి, కాసిరెడ్డి గూడ మాజి సర్పంచ్ శంకర్, తిరుపతయ్య, ఆంజనేయులు, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, యాదయ్య బూర్గుల యువకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన కుమారస్వామి



**వరంగల్, మార్చి 13 (నిఘా న్యూస్):** తొలి తెలుగు రామాయణ కర్త అయిన మెల్లమాంబ జయంతి సంధ్బంగా కుమ్మరి కుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు ఆవునూరి కుమారస్వామి పేద విద్యార్థులకు ఐఐటి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న స్టూడెంట్స్ కి ఐఐటి బుక్స్ డొనేట్ చేశారు. విద్యార్థుల అందరికి క్వాలిటీ అండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ అందాలనే దృఢ సంకల్పంతో వనం మహేందర్, గత రెండు నెలలుగా తన ఇంటినే విద్యాలయంగా మార్చి ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా ఐఐటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఎన్ఈఈటి ఫిజిక్స్ కెమిస్ట్రీ ఇస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేయాలనే సంకల్పంతో తన వంతుగా ఐఐటి జేఈఈ బుక్స్ డొనేట్ చేశారు. విద్యార్థులు పట్టుదలతో బాగా చదివి మన దేశానికి, సమాజానికి మీ వంతు కృషి చేయాలని అభినందించారు. ఇందుకు గాను మహేందర్ కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థులకు ఐఐటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఎంసెట్ ఎం ఈ ఈ టి ఫిజిక్స్ కెమిస్ట్రీ ఎక్స్పర్ట్ వనం మహేందర్ పేద విద్యార్థులకు బుక్స్ డొనేట్ చేసే దాతలు ఎవరైనా ఉంటే నాకు ఫోన్ 6301040543 చేయగలరు అంటూ తెలిపారు.

# ఇతరులకు ఇబ్బంది కలగకుండా హెూలీ జరుపుకుందాం

### జిల్లా ఎస్పీ.శబరిష్



**ములుగు, మార్చి 13 (నిఘా న్యూస్):** జిల్లాలోని ప్రజలంతా హెూలీ పండుగను సురక్షితంగా బాధ్యతతో జరుపుకోవాలని ములుగు జిల్లా ఎస్పీ.డా.శబరిష్ ఐపీఎస్ తెలిపారు. హెూలీ పండుగ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. 14వ, తేదీ నేటి ఉదయం 6:00 గంటల నుండి 12 గంటల వరకు హెూలీ పండుగ జరుపుకోవాలి. తదుపరి మీ కుటుంబ సభ్యులతో సమయాన్ని ఆనందంగా,ఉల్లాసంగా గడపండని, చర్మానికి, పర్యావరణానికి హానికరం జరగని సహజ రంగులను ఉపయోగించాలని, నీటి బెలూన్లు,గాజు పొడి కలిపిన రంగులు వాడరాదని సూచించారు. అంతేకాకుండా ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకుందామని తెలిపారు. ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం చేస్తే తీవ్రనేరంగా పరిగణించబడుతుందని,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం చట్టవిరుద్ధమని, ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలను సమూహాలుగా తరలించడం, వీధుల్లో అవాంఛిత రీతిలో తిరగడం అనుమతించ బడదని పేర్కొన్నారు. దీనితోపాటు ప్రజాస్థలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం. మర్యాదగా వ్యవహరించి, ప్రశాంతమైన పండుగను జరుపుకుందాం అని ఎస్పీ.తెలిపారు. కాగా ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రజలకు అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే ఏ చర్యైనా తీవ్రంగా పరిగణించబడుతుందని తెలియజేస్తూ ఈ హెూలీ ప్రేమ, ఐక్యత, సంతోషాన్ని విస్తరించేలా జరుపుకుందాం. ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, ఐక్యత, శాంతి,సమృద్ధిని తెచ్చిపెట్టాలని మనసారా కోరుకుంటున్నామని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు.

# జోనల్ కమిషనర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

### పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి




**ఉప్పల్, మార్చి 13 (నిఘా న్యూస్):** ఎల్బీనగర్ ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పది డివిజన్లలో పెండింగ్ లో ఉన్న పనులను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తారని తెలిపారని వివరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్ లు బన్నాల గీత, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శిరీష రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీని పట్టణ ప్రాంతాలలోనూ అమలు చేయండి

- పనైనా చూపండి - తిండైనా పెట్టండి
- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

### పోతినేని సుదర్శన్ రావు




**వైరా, మార్చ్ 13 (నిఘా న్యూస్):** వైరా మున్సిపాలిటీకి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి వైరా నియోజకవర్గ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, స్థానిక సంస్థలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ (ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పనితీరు మారలేదని విమర్శించారు. వైరా నియోజకవర్గం కేంద్రం అభివృద్ధికి సరిపడా నిధులు లేక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సమస్యలు వెంటాడుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలను ఎలా మార్చాలో ప్రజలకు తెలుసన్నారు. రాబోయే కాలం మొత్తం ప్రజా పోరాటాల కాలం అని, దీనికి ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పని లేక పేదల రోజువారి జీవనం కూడా భారమవుతోందని, వలస కూలీలుగా ప్రతిరోజు 100 కిలోమీటర్లు ఆటోలపై వెళ్లి జీవనం గడుపుతున్నారని, స్థానిక ప్రజాప్రతినిధులు ఆలోచించి ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పట్టణ ప్రజలకు ఉపాధి హామీని ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో "పనైనా చూపండి తిండైనా పెట్టండి" అనే నినాదంతో ప్రజా పోరాటాలు తప్పవు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు దిగ్గి కృష్ణ, కొండెబొయిన నాగేశ్వరావు, సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబొయిన నాగేశ్వరావు, కుందనపల్లి నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమలరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, వేల్పుల రాములు, వజ్జ రామారావు, బోయినపల్లి శ్రీనివాసరావు, బాదావత్ శ్రీనివాసరావు, బి.బస్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే




**పెబ్బేరు, మార్చి 13 (నిఘా న్యూస్):** ప్రభుత్వానికి ప్రజలకు వారది గా పని చేస్తున్న పెబ్బేరు ప్రెస్ క్లబ్ కు నూతనంగా స్థలం కేటాయించడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి గత కొన్ని రోజుల క్రితం పెబ్బేరు ప్రెస్ క్లబ్ తరఫున వినతిపత్రం అందజేయగా, ఎమ్మెల్యే అందుకు సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు ప్రొసీడింగ్ కాపీని గురువారం విడుదల చేశారు. పెబ్బేర్ ప్రెస్ క్లబ్ పై సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్, ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

### జడ్పీటిసి పద్మజా రెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు



**చంద్రగిరి, మార్చి 13 (నిఘా న్యూస్):** పాకాల మండలం, సత్యమ్మ గుడి వీధిలోని ఎన్.వి.ఎన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాకాల జడ్పీటిసి నంగా పద్మజాబాబు రెడ్డి విచ్చేసినారు. ఉపాధ్యాయులు పాకాల జడ్పీటిసిని సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి నంగా పద్మజా రెడ్డి మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళల అన్ని రంగాలలో ముందుకు వెళు తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మహిళలే ముందుండి ఆర్థికంగా పురోగాభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి,విద్యార్థినీలు క్రమశిక్షణతో మెలిగి చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ.ఓ.పీ.ఆర్.డి.శశిరేఖ,మహిళా ఉపాధ్యాయురాళ్ళను ఎంఈఓ సన్మానించి, బహుమతిని అందజేశారు.

# కరనం చెరువు వద్ద ట్రాక్టర్ బోల్తా



**చంద్రగిరి, మార్చి 13 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఊట్లవారిపల్లి-కృష్ణాపురం మార్గంలో కరనం చెరువు వద్ద ట్రాక్టర్ బోల్తా పడ్డ సంఘటన గురువారం చోటుచేసుకుంది. కారు పాకాల వైపు వేగంగా రావడంతో అదుపుతప్పి ట్రాక్టర్,ట్రాలీతో సహా కరనం చెరువులో బోల్తా పడింది.ట్రాక్టర్లో ప్రయాణిస్తున్న ముగ్గురు సురక్షితంగా బయటపడ్డారు.బోల్తా పడ్డ ట్రాక్టర్ ను జెసిపి సాయంతో బయటకు తీశారు. కారు నిలపకుండా వేగంగా పాకాల వైపు వెళ్లారు.రోడ్డు మార్గం వెడల్పు తక్కువగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, సింగల్ రోడ్డు మార్గాన్ని,డబుల్ రోడ్డు మార్గం చేయాలని స్థానికులు కోరుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి డబుల్ రోడ్డు మార్గం మంజూరు చేయాలని స్థానికులు పేర్కొన్నారు.

# పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన కుమారస్వామి



**వరంగల్, మార్చి 13 (నిఘా న్యూస్):** తొలి తెలుగు రామాయణ కర్త అయిన మెల్లమాంబ జయంతి సంధ్బంగా కుమ్మరి కుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు ఆవునూరి కుమారస్వామి పేద విద్యార్థులకు ఐఐటి జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న స్టూడెంట్స్ కి ఐఐటి బుక్స్ డొనేట్ చేశారు. విద్యార్థుల అందరికి క్వాలిటీ అండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ అందాలనే దృఢ సంకల్పంతో వనం మహేందర్, గత రెండు నెలలుగా తన ఇంటినే విద్యాలయంగా మార్చి ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా ఐఐటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఎన్ఈఈటి ఫిజిక్స్ కెమిస్ట్రీ ఇస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేయాలనే సంకల్పంతో తన వంతుగా ఐఐటి జేఈఈ బుక్స్ డొనేట్ చేశారు. విద్యార్థులు పట్టుదలతో బాగా చదివి మన దేశానికి, సమాజానికి మీ వంతు కృషి చేయాలని అభినందించారు. ఇందుకు గాను మహేందర్ కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థులకు ఐఐటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఎంసెట్ ఎం ఈ ఈ టి ఫిజిక్స్ కెమిస్ట్రీ ఎక్స్పర్ట్ వనం మహేందర్ పేద విద్యార్థులకు బుక్స్ డొనేట్ చేసే దాతలు ఎవరైనా ఉంటే నాకు ఫోన్ 6301040543 చేయగలరు అంటూ తెలిపారు.

## డీసీ చాంబర్ లో బైఠాయించిన బిజెపి నేతలు

**ఉప్పల్ హిల్స్ కాలనీ సభ్యులతో కలిసి ధర్నా**



**ఉప్పల్, మార్చి 13 (నిఘా న్యూస్):** పది రోజుల క్రితం ఉప్పల్ హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన షెడ్డుని కొందరు ప్రైవేటు వ్యక్తులు మాయం చేసిన విషయం తెలుసుకొని జిహెచ్ఎంసి అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. పది రోజులు గడుస్తున్నా జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి స్పందన లేకుండా ఉండటాన్ని నిరసిస్తూ గురువారం కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు జిహెచ్ఎంసి కమిషనర్ చాంబర్ లో నెల పై కూర్చుని నిరసన తెలుపడం జరిగింది. వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు సంఘటనపై పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రేవెల్లి రాజు, మార్నేని ఫణిందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు, కార్యదర్శి ఆడేపు రమేష్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మంగ సుధాకర్, కంచర్ల పరుశురాం, వెంకట్ ముదిరాజ్, జయరాం, వినయ్, విక్రమ్, శుభం తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుడు గుండెపోటుతో మృతి



**ఖమ్మం, మార్చి 13 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం, లచ్చగూడెం గ్రామానికి చెందిన అగ్రిగోల్డ్ ఏజెంట్ బర్రోత్ వెంకటేశ్వర్లు మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందారు. అగ్రిగోల్డ్ సంస్థలో 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేసి నష్టపోయారు. 2015లో సంస్థను మూసివేయడంతో ఒక వైపు డిపాజిట్ దారుల వత్తిడి, మరోవైపు కష్టార్జితం నష్ట పోయామనే మనోవేదనతో తీవ్రంగా క్రుంగిపోయి గుండె పోటుతో మరణించారు. సమాచారం తెలుసుకున్న అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత గురువారం లచ్చగూడెం గ్రామం వెళ్ళి బర్రోత్ వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో అగ్రిగోల్డ్ బాదితుల సంఘం రాష్ట్ర కోశాధికారి మద్దినేని రామారావు, ఏన్కూర్ మండల అధ్యక్షుడు ఎస్.డి.పాషా, సినియర్ ఏజెంట్ పామనరావు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో... కిడ్నీ వ్యాధులకు దూరంగా ఉండొచ్చు

**నాంపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాజియా నౌషీన్ సిద్ధిఖా**



**హైదరాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే కిడ్నీ వ్యాధులకు గురికాకుండా ఉండడానికి ఆస్కారం ఉందని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెల రెండవ గురువారం ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధులకు గురికాకుండా ముందస్తు ఆరోగ్య జాగ్రత్తల గురించి ప్రజలకు, తదితర రోగులకు అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వంశంలో ఎవరికైనా కిడ్నీ వ్యాధి సమస్యలు ఉన్నవారు అత్యంత ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎం. ఓ1 డాక్టర్ శ్రీలత, ఆర్ ఎం ఓ 2 డాక్టర్ కిరణ్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఇమ్రాన్, ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, దయాలసిస్ టెక్నీషియన్ కేశవులు,తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గోల్నాకలో సాయి భక్తులకు అన్న ప్రసాద వితరణ



**అంబర్ పేట, మార్చి 13 (నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు కలిదిండి రామరాజు, కోశాధికారి రంగంపల్లి సంతోష్ కుమార్, మేనేజర్ గోవింద్ రాజ్,ఐశ్వర్య, ఆనంద్, లక్ష్మీపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ లో ప్రతి గురువారం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకునే వారు, దేవాలయ కమిటీని సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రద్దు చేసిన రేషన్ కార్డులను పునరుద్ధరించండి

- పేద డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోండి
- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన న్యాయవాది శ్రీకాంత్



**అంబర్ పేట, మార్చి 13 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయంగా తొలగించిన డ్రైవర్ కుటుంబాలకు చెందిన రేషన్ కార్డులను(ఆహార భద్రత కార్డులు) పునరుద్ధరించాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది దేవరుప్పుల శ్రీకాంత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలోని చాలామంది డ్రైవర్లు ఉపాధి కోసం బ్యాంకు రుణాలు తీసుకుని, అప్పులు చేసి కార్లు కొనుగోలు చేశారని, అందులో చాలావరకు సెకండ్ హ్యాండ్(పాతవి) కార్లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్లను నడిపి డ్రైవర్లు తమ కుటుంబాలను పోషిస్తున్నారని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వెనుకా ముందు ఆలోచించకుండా మీకు కార్లు (నాలుగు చక్రాల వాహనాలు) ఉన్నాయనే సాకు చూపి పేద డ్రైవర్లకు సంబంధించిన రేషన్ కార్డులను రద్దు చేసిందని శ్రీకాంత్ ఆరోపించారు. అప్పులు చేసి కొనుగోలు చేసిన ఈ కార్ల ద్వారా విద్యార్థులను పాఠశాలలు, కళాశాలలకు వదలడం, ప్రయాణికులను గమ్యస్థానం చేర్చి ఉపాధి పొందుతున్న డ్రైవర్లు, వారి కుటుంబాలకు సంబంధించిన రేషన్ కార్డులను రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రేషన్ కార్డులు రద్దు చేయడం ద్వారా డ్రైవర్ల కుటుంబాలు సబ్సిడీ బియ్యం, నిత్యవసర సరుకులు పొందలేని పరిస్థితులు నెలకొన్నాయని, బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు వారు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం వారికి వర్తించడం లేదన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పేద డ్రైవర్లు వారి కుటుంబాలకు సంబంధించి రద్దు చేసిన రేషన్ కార్డులను పునరుద్ధరించి వారికి న్యాయం చేయాలని శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు.

# లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న పెందుర్తి



**కోరుకొండ, మార్చి 13 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించు కున్నారు. ఆలయానికి చేరుకున్న పెందుర్తి వెంకటేష్ కు అన్నవరం దేవస్థానం డిప్యూటీ కమిషనర్, కోరుకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్పి రంగరాజు బట్టర్, వేద పండితులు అర్చక స్వాములు ఆలయ సాంప్రదాయాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రాలతో పెందుర్తి వెంకటేష్ ను ఘనంగా సత్కరించారు. వేద పండితులు ఆశీర్వాదచనాలు పలికారు. సీనియర్ తెలుగుదేశం నాయకులు తెలగంశెట్టి శ్రీను ఆధ్వర్యంలో వెంకటేష్ కు భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని టీటీడీలో కలపడానికి స్థానిక ఎమ్మెల్యేతో కలిసి చర్యలు తీసుకుంటామన్నారు. మొదట టీటీడీలో కలవాలంటే అన్నవరం దేవస్థానం నుండి బయటకు రావాలని రాకపోతే టీటీడీలో కలపలేమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేను కలుస్తానని, కొన్ని కొన్ని సందర్భాలలో వారి సహాయం కూడా అవసరమని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గంలోని టిడిపి కార్యకర్తలు వివిధ అనుబంధ సంస్థ సభ్యులు అభిమానులు తెలుగు తమ్ముళ్లు అన్నవరం దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### టియుడబ్ల్యూజే..

# రంగారెడ్డి జిల్లా అధ్యక్షు పదవి నుంచి సలీంను తప్పించాలి

**జిల్లా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) సీనియర్ జర్నలిస్టు రఘుపతి**



**మహేశ్వరం, మార్చి 13 (నిఘా న్యూస్):** టి యు డబ్ల్యూ జే రంగారెడ్డి జిల్లా అధ్యక్షు పదవి నుంచి సలీం ను తప్పించాలని రంగారెడ్డి జిల్లా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు)సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, అన్నారు. సీనియర్ జర్నలిస్టు రఘుపతి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లిలో జరిగిన టీయూడబ్యుజే రంగారెడ్డి జిల్లా మహాసభ ఏకపక్షంగా, నియంతృత్వ పోకడలతో జరిగిందని విమర్శించారు. ఒకే వర్గానికి పెద్దపేట వేస్తూ ఒక ప్రాంతానికి, మరికొంత మంది జర్నలిస్టు నాయకుల అనుచరులకు పదవులు కట్టబెడుతూ అన్యాయంగా వ్యవహరించారని ఆరోపించారు. ఎంతోమంది జర్నలిస్టులు దీనిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. జిల్లా టీయూడబ్ల్యుజే నూతన కమిటీని పునః పరిశీలించి వెంటనే రద్దు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయి నాయకులు దేవులపల్లి అమర్, విరాహత్ అలీ, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి లాంటి నాయకుల పిలుపుకు శిరసావహించి ఎన్నో కార్యక్రమాలలో పాలు పంచుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నో కష్ట నష్టాలను జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై స్పందించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం సీనియర్ జర్నలిస్టుల సూచనలు సలహాలు తీసుకోకుండా సలీం ను నియమించడం సబబు కాదన్నారు. . శ్రీకాంత్ రెడ్డి స్వార్థబుద్ధితో ఆయనకు అనుకూలంగా ఉన్న ఓ మాజీ మంత్రి పీఆర్వోగా పనిచేసిన సలీం అనే వ్యక్తిని నేడు అధ్యక్షుడిగా నియమించడం తగదన్నారు. నిన్న జరిగిన మహాసభలో నూతన కమిటీ విషయంలో వాయిదా వేస్తున్నట్లు చెప్పిన రాష్ట్ర నాయకులు రాత్రికి రాత్రే తమకు అనుకూలంగా ఉన్నవారిని కమిటీలో వేయడం సిగ్గుచేటన్నారు. దీనివల్ల యూనియన్ కు చెడ్డ పేరు వచ్చిందని అన్నారు. వెంటనే యూనియన్ స్పందించి సలీం అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని అన్నారు లేని పక్షంలో జర్నలిస్టుల అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

# రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి






- రైతు చట్టాలు, సంక్షేమ పథకాల పై న్యాయ అవగాహన సదస్సు
- జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వి.రజని

**పెబ్బేరు, మార్చి 13 (నిఘా న్యూస్):** నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసిన వారికి కఠిన శిక్షలు విధించ బడతాయని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు.గురువారం పెబ్బేరు మండలంలోని జనుంపల్లి గ్రామంలో ఉన్న రైతువేదికలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు.ప్రతి రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అదేవిధంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించ బడిందని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎంఆర్పి ధర కంటే ఎక్కువ అమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన కన్జ్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు.అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల సదుపాయాలను అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. పెబ్బేరు మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు పొందడానికి అవసరమైన అర్హతలు, పత్రాల గురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య,అగ్రికల్చర్ డైరెక్టర్ శివ నాగిరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్న, టి జి బి బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్,ఏ.ఈ.ఓ లు జయశ్రీ,ఆంజనేయులు, ప్రశాంత్ పాల్గొన్నారు.

# రోడ్డు బాధితులకు స్థలాలను త్వరగా మంజూరు చేయాలి

**కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు**




**పెబ్బేరు, మార్చి 13 (నిఘా న్యూస్):** రోడ్డు విస్తరణ బాధితులకు స్థలాలను త్వరగా మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖ, పట్టణంలో గల సమస్యలపై కమిషనర్ కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అందరికీ సమన్యాయంగా విస్తరణ చేపట్టవలెనని కోరుకుంటూ, బాధితులకు స్థలాలను త్వరగా మంజూరు చేయాలని విన్నవిస్తూ రాబోయే వేసవి కాలాన్ని గుర్తుంచుకొని పట్టణంలో ఎక్కడ మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని చెత్త బండ్లు సరిగా రావటంలేదని అన్ని వార్డులకు సరిగా రావడం లేనందున సకాలంలో చెత్తను తీసుకుపోయే విధంగా సహకరించగలరని కోరుతూ కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని వేమా రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్,జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు రామకృష్ణ,పట్టణ మాజీ అధ్యక్షులు కంచ ఆంజనేయులు, బలరాం,మోతే రఘు,కార్తీక్ పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ లోని ఆమే నివాసంలో కలిసి పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన మీర్పేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి.



*–బాలాపూర్, మార్చి 13 (నిఘా న్యూస్):*

## సిహెచ్ సి వైద్యశాలలో కిడ్నీ దినోత్సవం




**ఏటూరు నాగారం, మార్చి 13 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల సిహెచ్.సి సామాజిక వైద్యశాలలో కిడ్నీ దినోత్సవ సందర్భంగా దయాలాసిస్ సెంటర్ లో గురువారం వైద్యులు డాక్టర్ రాకేష్ తోటి వైద్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం దయాలసిస్ రోగులకు బిస్కెట్ ప్యాకెట్స్, పండ్లు పంపించేశారు. ఈ సందర్భంగా డా.రాకేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు దయాలసిస్ సెంటర్లో మూడువేల మందికి పైగా రోగులకు రక్తమార్పిడి చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా సకాలంలో రోగులకు రక్తదానం చేస్తున్న యువతకు,ఆఫీసర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. కళ్యాణ్,డాక్టర్. ప్రియాంక,హెడ్ సిస్టర్. నాగదేవి, శారద తోపాటు దయాలసిస్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




**ఉప్పల్, మార్చి 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.కె. విజయకుమార్ తెలిపారు. టిఎస్ కెసి & ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డా తిరుపతయ్య మాట్లాడుతూ కొంగర కలాన్ లోని ఫాక్స్ కాన్ కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ గా ఉద్యోగాలు నిర్వహించుటకు 54 మంది ఎంపికైనట్లు ప్రకటించారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి చెందిన 31 మంది తృతీయ సంవత్సర విద్యార్థులతో పాటు అర్హులైన 23 మంది ఇతర అభ్యర్థులు ఎంపికయ్యారని ఇంటర్వ్యూలు నిర్వహించిన ఎస్ కె ఎస్ ఎస్ సంస్థ ప్రతినిధులు కె ఎన్ డి మూర్తి, రేణుకలు తెలిపారు . కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ సెల్ సభ్యులు పి.విజయ్ కుమార్, డా.ఆర్ చంద్రసాగర్, డా.ఎల్ చంద్రకళ, ఎం మమత, పి.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.


## వెంకటరెడ్డి పంతులు సత్రంలో అన్నదానం



**కోరుకొండ, మార్చి 13 (నిఘా న్యూస్):** కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా స్థానిక మిరియాల వెంకటరెడ్డి పంతుల సత్రమునందు నాలుగో రోజు విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది. సత్రం కార్యనిర్వహణ అధికారి గంది వెంకట లక్ష్మీ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక నాయకుల సమక్షంలో సమన్వయంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. నాలుగవ రోజు ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖర్ మధ్యాహ్నం అన్నదాన సత్రంలో వచ్చినటువంటి యాత్రికులకు, భక్తులకు దగ్గర ఉండి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ తాటికొండ శ్రీను, కోర్పు బుజ్జి, స్థానికులు సీనియర్ అసిస్టెంట్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాల స్థలం కోసం అన్వేషణ

**పలు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి**



**హుస్నాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** హుస్నాబాద్ పట్టణం లో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు 10-15 ఎకరాల భూమి కోసం హుస్నాబాద్ పట్టణ పరిధిలో పలు ప్రాంతాలను శాతవాహన యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉమ్మాపూర్ గ్రామ శివారులోని మహాసముద్రం గండి సమీపంలో గల ప్రభుత్వ స్థలం, జిల్లెలగడ్డలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సిల్ పాఠశాల పక్కన గల ప్రభుత్వ స్థలం, పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గల స్థలాలను పరిశీలించారు. వీటిలో అనువైన స్థలం ఎంపిక చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, తహశీల్దార్ రవీందర్ రెడ్డి యూనివర్సిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట డివిజన్ ఎంసిహెచ్ కాలనీలో డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ గురువారం పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత అధికారులను సిబ్బందిని పిలిపించి రోడ్ ప్యాచ్ వర్క్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛమైన మంచినీటిని కాలనీ ప్రజలకుఅందించాలని సూచించారు. అలాగే రాత్రి సమయంలో విద్యుత్ దీపాలు వెలగడం లేదని ఫిర్యాదులు రావడంతో సంబంధిత సిబ్బందిని పిలిపించి వెలగని విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేయాలని కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్లు రమేష్,దుర్గ, విద్యుత్ సిబ్బంది సాయి, స్థానిక బస్తి ప్రజలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు సతీష్ గౌడ్,యూసుఫ్ బాబా,రహీం,జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, మార్చ్ 13 (నిఘా న్యూస్):*

# తిరుమల నర్సింగ్ హెూమ్ లో ఐసియు ప్రారంభం

### పది రూపాయలకే వైద్యం
### పేరుతో సేవలు చేస్తున్న డాక్టర్ దంపతులు



**ముస్తాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని తిరుమల నర్సింగ్ హెూమ్ ఆస్పత్రిలో (ఐసియు) ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అత్యవసర విభాగాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ రామకృష్ణ ప్రారంభించడం జరిగింది.పుట్టిన పెరిగిన ప్రాంతంలోనే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత నలభై ఏళ్లుగా పల్లె ప్రజలకు, పేదలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ అనురాధ చంద్రశేఖర్ రావు దంపతులు వైద్య సేవలు అందిస్తున్నారు.నిరుపేదలకు పది రూపాయలకే వైద్యం అందించడం తెలిసిందే.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ముస్తాబాద్ ప్రాంత ప్రజలు అత్యవసర వైద్య సేవల కోసం సిద్దిపేట,కరీంనగర్ హైదరాబాద్ వంటి దూరప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఉందన్నారు.అక్కడ ట్రీట్మెంట్ కోసం లక్షల్లో ఖర్చు అవుతుందని తద్వారా పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంత ప్రజలు నిరుపేదలు కావడంతో వారికి తక్కువ ఖర్చుతో కార్పోరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఐ సి యు ప్రారంభించారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యాన్ని అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే డాక్టర్ శశి ప్రియ మాట్లాడుతూ ప్రాథమిక దశలోని ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన వైద్య సేవలు అందిస్తే మంచి ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. ముస్తాబాద్ లో అత్యవసర విభాగాన్ని ప్రారంభించడం. మెరుగైన వైద్యం అందుబాటులోకి రావడం హర్షనీయమన్నారు. పేర్కొన్నారు.నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్యసేవలు ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ స్రవంతి ఆస్పత్రి సిబ్బంది,మండల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఖేలోత్సవ్ 2025

### విజేతలకు బహుమతుల ప్రధానం




**రామడుగు, మార్చి 13 (నిఘా న్యూస్):** మ్యాక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు ఖేలోత్సవ్ 2025 పేరుతో గురువారం పాఠశాల స్థాయి క్రీడలు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిటైర్డ్ తహసీల్దార్ ప్రముఖ రచయిత, గాయకులు దిండిగాల రవీందర్ మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో లక్ష్యసాధనకు ఏకాగ్రత, అంకితభావంతో పాటు శారీరక ఆరోగ్యం అత్యంత అవసరం అని పేర్కొన్నారు. నిత్యం ఒత్తిడితో కూడిన నేటి సమాజంలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అలవరచుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన మ్యాక్స్ ఫౌండేషన్, రైసింగ్ సన్ యూత్ క్లబ్ లను అభినందించారు. అనంతరం క్రీడల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు, కప్పులను (బహుమతులు) ప్రధానం చేశారు. అలాగే విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లతో పాటు కంపాస్ బాక్సులను అందించి విద్యార్థులు పరీక్షల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, మ్యాక్స్ అకాడమీ డైరెక్టర్ మహేష్ కుమార్, రైసింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు, యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు పద్మజ, రత్నాకర్ రెడ్డి, సభ్యులు మనోజ్, సురేష్, అనిల్, నవీన్, మహేష్, ప్రవీణ్, దివ్య, దిలీప్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మండల స్థాయి అధికారుల సమీక్ష



**తాడ్వాయి, మార్చి 13 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.ఆదేశాల మేరకు గురువారం తాడ్వాయి మండల కేంద్రంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మండల స్థాయి అధికారులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించబడినది.వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వడదెబ్బ నుండి ప్రజలు రక్షించుకునే మార్గాలు అనే అంశాలపై వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొని,వేసవికాలంలో వ్యవసాయ కూలీలు, వంద రోజులు పనికి వెళ్లే కూలీలు, పాఠశాల విద్యార్థులు, గర్భిణులు,బాలింతలు వడదెబ్బ నుంచి రక్షించుకునే పద్ధతులను గురించి తెలియజేశారు. పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశంలోనూ, మహిళా సంఘాల సమావేశంలోనూ, గ్రామపంచాయతీ సభలలోను సమావేశాలలోనూ, టామ్ టామ్ ద్వారా వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఈ వేసవిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలను గురించి వివరించారు. వేసవి కాలంలో ఎక్కడ కూడా మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగిన ఏర్పాట్లు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసీల్దారు, గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు.

# కిడ్నీ వ్యాధిని ప్రాథమికంగా గుర్తిస్తేనే శ్రేయస్కరం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ




**శంషాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** కిడ్నీ వ్యాధికి ప్రాథమిక దశలో గుర్తిస్తే కిడ్నీ వ్యాధికి నాణ్యమైన వైద్యం అందించి పూర్తిగా తగ్గించవచ్చుని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత ప్రజలకు భరోసా కల్పించారు. ప్రపంచ కిడ్నీ వ్యాధి దినోత్సవం పురస్కరించుకుని శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వారి ఆరోగ్యం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత డాక్టర్లను సంప్రదించి తరచు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని పునరుద్ఘాటించారు. శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని దయాలసిస్ కేంద్రంలో కిడ్నీ బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. కిడ్నీ బాధితులు దయాలసిస్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణపై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట, మార్చ్ 13 (నిఘా న్యూస్):** రానున్న తీవ్ర ఎండాకాలంలో వడదెబ్బ సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ విసి హాల్లో వాతావరణం మార్పులు వేసవికాలం ఎండ తీవ్రత వడదెబ్బ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండాకాలంలో ప్రతి ఒక్కరు ప్రయాణాలలో త్రాగునీరు వెంట తీసుకెళ్లాలన్నారు. ఎండ తగలకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని ఐఎండి సూచనలు పాటించాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు మహిళలు వృద్ధులు గర్భిణీలు ఎండ పట్ల తగు జాగ్రత్త వహించాలన్నారు. అనారోగ్యంగా భావిస్తే విపరీతమైన వేడి సమయంలో చల్లని ప్రదేశానికి వెళ్లి ద్రవపదార్థాలు తాగాలి. వడదెబ్బ అనేది మెడికల్ ఎమర్జెన్సీ కావున అయోమయం గందరగోళం ఆందోళన చిరాకు మూర్ఛ లేదా కోమ వంటివి పెద్దలలో కలుగుతాయని, శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల వరకు ఉండి తలనొప్పి ఆందోళన, వికారం, వాంతులు, హృదయ స్పందన పెరగడం వంటివి కలుగుతాయన్నారు. కూలీలు పని ప్రదేశంలో చల్లని త్రాగునీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# భూ పోరాట కేంద్రాలలో చలివేంద్రం ప్రారంభం



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 13 (నిఘా న్యూస్):** భూ పోరాటకేంద్రం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్-3 లో దాతలు వడత్యా రమేష్ నాయక్ ప్రియా, కవిత దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేద్రాని బుధవారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ప్రారంభించారు., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల దాహం తీర్చుటకు ఇలాంటి చలివేంద్రాల ఏర్పాటు చాలా ఉపయోగమని అన్నారు. గుడిసె వాసులకు త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యంతో పాటు రోడ్ల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, కాటి అరుణ, వట్టి నవనీత, దాసరి ప్రసాద్ దేవమ్మ,దూపం నిరంజన్, రామవత్ సక్క నాయక్, సైదులు ముదిరాజ్, ఆవుల యాదగిరి, రఘువేందర్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

### జనసేన గోకవరం టౌన్ యూత్ అధ్యక్షులు దోసపాటి



**గోకవరం, మార్చి 13 (నిఘా న్యూస్):** పిఠాపురంలో నేటి శుక్రవారం జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవం సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ గోకవరం టౌన్ యూత్ అధ్యక్షుడు దోసపాటి సుబ్బారావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన జనసైనికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎంతో కష్టపడి, ఎన్నో అవమానాలను ఎదుర్కొని ఎన్నో పోరాటాలు చేసి నేడు విజయం సాధించి నిలబడ్డామని ఆయన అన్నారు.మన జనసేనాని ఉప ముఖ్యమంత్రి హెూదాలో హాజరవుతున్న మొట్టమొదటి పార్టీ ఆవిర్భావ సభ కాబట్టి ప్రతి ఒక్క జన సైనికుడు జనసేన పార్టీ ఆవిర్భావ, విజయోత్సవ సభకు హాజరై విజయవంతం చేయాలని గ్రామ జనసైనికులకు పిలుపునిచ్చారు. సభకు విచ్చేసే ప్రతి మిత్రుడు నియమ, నిబంధనలు పాటిస్తూ సభలో పాల్గొని, అనంతరం క్షేమంగా ఇంటికి చేరే విధంగా క్రమశిక్షణ కలిగి ఉండాలని ఈ సందర్భంగా జన సైనికులకు దోసపాటి సుబ్బారావు సూచించారు.

# ఎన్.డి.తాండలో రోడ్డు పనులు ప్రారంభం

### పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ మేగావత్ రాజు నాయక్



**మహేశ్వరం అర్బన్, మార్చి 13 (నిఘా న్యూస్):** మహేశ్వరం మండలం పరిధిలోని ఎన్.డి తాండ గ్రామంలో ఎన్.ఆర్.ఈజీ.ఎస్ నిధులు ఐదు లక్షలతో మహేశ్వరం మండలం ఎన్.డి తాండ గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ మేగావత్ రాజు నాయక్ మాజీ వార్డు సభ్యులు కో ఆప్షన్ సభ్యులు గ్రామ వాసులుతో కలిసి సిసి రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా రెడ్డి చొరవతో మహేశ్వరం మండల డెవలప్ మెంట్ కోసం ఎన్.ఆర్.ఈజీ.ఎస్ ద్వారా రూ.50 లక్షలు మంజూరు చేయించారన్నారు. మహేశ్వరం మండల ప్రజల తరపున ఎమ్మెల్యే సబితా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముస్తాబాద్ లో కవిత జన్మదిన వేడుకలు




**ముస్తాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల మహిళా నాయకులు మెంగని స్వర్ణ, మెంగని బాల్ లక్ష్మి, కుర్ర సావిత్రి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్, యూత్ మండలాధ్యక్షుడు స్వామి, మాజీ సర్పంచ్ లు నర్సయ్య, దమ్మ రవీందర్,నాయకులు రాజమల్లు, శ్రీనివాస్, నర్సింలు,రంజిత్,వంగూరి దిలీప్, కిషన్,పద్మ రెడ్డి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ను ప్రశాంతంగా జరుపుకోవాలి

### ముస్లిం పెద్దలతో సీఐ రామ్ లాల్ సమీక్ష



**నారాయణపేట, మార్చ్ 13 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో మత సామరస్యంగా జరుపుకోవాలని మక్తల్ సిఐ రామ్ లాల్ తెలిపారు. మజీద్ ఇమామ్లతో మక్తల్ సిఐ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పండుగల సమయంలో అందరూ సంయమనం పాటించాలని తమ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థనలు జరిగే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని మక్తల్ లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలి

### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించిన షేర్ సింగ్ యోగి



**మహేశ్వరం, మార్చి 23 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీ 17వ వార్డులో నెలకొన్న 17వ వార్డు లో సమస్యలపై దృష్టి సారించి నిధులు కేటాయించి అభివృద్ధి కృషి చేయాలని బిజెపి నాయకుడు షేర్ సింగ్ యోగి అన్నారు. గురువారం ఆయన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీరామ కాలనీ 17 వార్డులో నెలకొన్న డ్రైనేజీ, సిసి రోడ్ల తదితర సమస్యలను వివరించారు. నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడాలని విన్నవించుకున్నారు.

# వార్డు సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలి

### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానించిన షేర్ సింగ్ యోగి



**మహేశ్వరం, మార్చి 23 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీ 17వ వార్డులో నెలకొన్న 17వ వార్డు లో సమస్యలపై దృష్టి సారించి నిధులు కేటాయించి అభివృద్ధి కృషి చేయాలని బిజెపి నాయకుడు షేర్ సింగ్ యోగి అన్నారు. గురువారం ఆయన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీరామ కాలనీ 17 వార్డులో నెలకొన్న డ్రైనేజీ, సిసి రోడ్ల తదితర సమస్యలను వివరించారు. నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడాలని విన్నవించుకున్నారు.

# రంజాన్ ను ప్రశాంతంగా జరుపుకోవాలి

### ముస్లిం పెద్దలతో సీఐ రామ్ లాల్ సమీక్ష



**నారాయణపేట, మార్చ్ 13 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో మత సామరస్యంగా జరుపుకోవాలని మక్తల్ సిఐ రామ్ లాల్ తెలిపారు. మజీద్ ఇమామ్లతో మక్తల్ సిఐ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పండుగల సమయంలో అందరూ సంయమనం పాటించాలని తమ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రార్థనలు జరిగే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని మక్తల్ లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు పోలీసుల కౌన్సిలింగ్



**చంద్రగిరి, మార్చి 13 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామలచెరువులో పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ ఆటో డ్రైవర్లకు గురువారం కౌన్సిలింగ్ ఇచ్చారు.ఆటో డ్రైవర్లు ప్రయాణికులు పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, అలాగే ఆటోలకు రిజిస్టర్ పోలీస్ నెంబర్ ఉండాలని తెలిపారు.డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫారం ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనం ఆర్.సి తప్పనిసరిగా పెట్టుకోవాలని అన్నారు. నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో శీను,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుంచి అక్రమంగా సస్పెండ్ చేసిన నేపథ్యంలో ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కేటీఆర్, హరీష్ రావు సహచర ఎమ్మెల్యే తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

*-ట్యాంక్ బండ్, మార్చి 13 (నిఘా న్యూస్):*

## వైభవంగా శ్రీ రంగనాయక స్వామి రథోత్సవం



**పెబ్బేరు, మార్చి 13 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో స్వయంభువుగా వెలసిన శ్రీ రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కనుల పండుగగా స్వామివారి రథోత్సవ వేడుకలను నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో వనపర్తి సంస్థానాదీశులు రాజా కృష్ణదేవరావు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని రథం వద్దకు ఊరేగింపు తీసుకొచ్చారు.శ్రీవారిని రథంలో ఉంచి,రాజా వంశస్థులు, ఎమ్మెల్యే రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు.రథోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.రథాన్ని లాగేందుకు భక్తులు పోటీలు పడ్డారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు,ఆయా పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గాదంకి జిల్లా పరిషత్ పాఠశాలలో ఫేర్వెల్ సెలబ్రేషన్స్



**చంద్రగిరి, మార్చి13 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం గాదంకి పంచాయతీ గాదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు దినోత్సవం గురువారం ప్రధానోపాధ్యాయులు వెంకటనారాయణ చౌదరి ఆధ్వర్యంలో జరిగినది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ ఇరుగు గురుమూర్తి విచ్చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ,శివ,హసీనా బేగం,రెడ్డి సుశీల, వరలక్ష్మి, గౌరీదేవి, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి మధ్యాహ్నం వరకే హెూలీ వేడుకలు

### అసభ్యతకు చోటు లేకుండా పండగ జరుపుకోవాలి

### ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 13 (నిఘా న్యూస్):** హెూలీ పండుగను ప్రజలు సురక్షితంగా జరుపుకోవాలని ఉప్పల్ సీఐ ఎన్ ఎలక్షన్ రెడ్డి సూచించారు. హెూలీ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పండగను ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. సహజ సిద్ధమైన రంగులను ఉపయోగించాలని సూచించారు.ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు, వాహనాలపై రంగులు చల్లితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు సృష్టించడం, మద్యం సేవించి వాహనం నడపడం చట్ట విరుద్ధమని తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

## చీమలకుంటపల్లిలో సి సి రోడ్డు పనులు ప్రారంభం



**గన్నేరువరం, మార్చి 13 (నిఘా న్యూస్):** గన్నేరువరం మండల పరిధిలోని చీమలకుంటపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ లో గురువారం రోజున మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచన మేరకు పలువురు నాయకులు సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమములో గ్రామశాఖ అధ్యక్షుడు బామండ్ల ఆంజనేయులు, నాయకులు కుసుంబ తిరుపతి, జంగిటి ప్రకాష్, దానబోయిన లక్ష్మయ్య బామండ్ల రమేష్, మొండయ్య, యెల్లయ్య, బోయిని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల నియామకం ఆపాలి

### కీసరలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు



**కీసర, మార్చి 13 (నిఘా న్యూస్):** ప్రభుత్వం ఉద్యోగాల నియామకం ఆపేంత వరకు ఎమ్మార్పీఎస్ కీసర ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగింపు. ఈ సందర్భంగా సంఘీభావం ప్రకటించిన రాష్ట్ర బీజేపీ నాయకులు, మాజీ జడ్పీటీసీ మునుగంటి సురేష్, జిల్లా బిజెపి కార్యదర్శి ఘనపురం శ్యాం సుందర్ శర్మ, నాగారం మున్సిపల్ బిజెపి నేతలు. కీసర మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మంచాల మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగ ఆధ్వర్యంలో 4వ రోజు నిరసన దీక్ష విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. కీసర అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు పెద్ద ఎత్తున్న నిరసన దీక్షలో కూర్చోగా కర్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీజేపీ నాయకులు మునిగంటి సురేష్,బిజెపి జిల్లా కార్యదర్శి గణపురం శ్యాంసుందర్ శర్మ, మాజీ ఎంపిటిసి తరిగోపుల బలరాం, నాగారం మున్సిపల్ బిజెపి మాజీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్, నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్ లు విచ్చేసి మద్దతు ప్రకటిస్తూ దీక్షలో పాల్గొన్నారని అన్నారు. కీసర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంచాల మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాతనే గ్రూప్ 1,2,3 అలాగే ఇతర ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి పిలుపుమేరకు అహర్నిశలు పాటు పాడుతామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచన చేశారు. మండల ప్రధాన కార్యదర్శి కర్రె గణేశ్ మాదిగ మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చెస్తున్న ఎస్సి వర్గీకరణం పోరాటం న్యాయబదమైందని తీర్పునిస్తే నేనే ముందుంటనన్ని మాటిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ ఇపుడు ఎవరి మాటలకు తలోగ్గుతున్నాడో సమాధానం చెప్పలని ఇపుడు కొనసాగుతున్న అసెంబ్లీలో నైనా ఏబీసీడీ పూర్తిస్థాయిలో ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు శీలం మల్లేష్ మాదిగ, ఎంఆర్పీఎస్ నేతలు పొడవల్ల రవి మాదిగ, నీరుడు మధుబాబు మాదిగ, మీసాల శ్రీశైలం మాదిగ, కొమ్ము ఎల్లం మాదిగ, మంచాల రాహుల్ కృష్ణ మాదిగ, ఎంకిరాల నర్సింగ్ రావు మాదిగ, రొండ్ల నర్సింగ్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతులైన మహిళలతో సమాజంలో చైతన్యం

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం




**పెబ్బేరు, మార్చి13 (నిఘా న్యూస్):** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ ఆధ్వర్యంలో సఖి సెంటర్ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండాలని, సమాజంలో మహిళలు సగభాగం ఉన్నారని అభివృద్ధి మరియు స్వావలంబనలో కూడా మహిళలు సగభాగం కావడానికి వారికి తగిన అవకాశాలను కల్పించాలని, సమాజం ఒక దేవాలయం ప్రతి మనిషి దైవంతో సమానమని, ప్రతి మనిషి ప్రకృతిని పర్యావరణాన్ని ఆధ్యాత్మికత దృష్టి కోనంతో చూడాలని దీనివల్ల సమాజంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాలు ఘనంగా తగ్గుతాయని, మహిళలకు గౌరవం భద్రత రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం ఆనంద దాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి,సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ గిరిజ ప్రితి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వనజ కుమారి, ప్రముఖ డాక్టర్ గైనకాలజిస్ట్ నిర్మల విల్లింగ్ స్టాన్, సఖి కేంద్రం సిబ్బంది, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్ నగర్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టేషనరీ అందజేత



**బాలాపూర్, మార్చ్ 13 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్, కావలసిన స్టేషనరిని సుమారు 250 మంది విద్యార్థులకు మాజీ కార్పొరేటర్ అనీల్ కుమార్ యాదవ్ తన స్వంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం ఎంతో హర్షించ దగ్గ విషయమని తెలుపుతూ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ని అభినందించారు. అదే విధంగా శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీ చైర్మన్ సిద్దాల లార్డ్స్ బీరప్ప స్కూల్లో టాప్ టెన్ లో నిలిచిన విద్యార్థులకు ఉచితంగా కళాశాల విద్యను అందిస్తామని, విద్యార్థిల్లో టాప్ లో వచ్చిన ముగ్గురికి ఆర్థికంగా సహాయం చేస్తామని మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్ లయన్స్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డిలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, మాదారి సురేఖ రమేష్, సిద్దాల పద్మా అంజయ్య, లయన్స్ క్లబ్ చైర్మన్ సురసాని సుధాకర్ రెడ్డి, జెటావత్ శ్రీనివాస్ నాయక్, దయానంద్ ముదిరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బలరామ్, సాలయ్య, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**మేడ్చల్, మార్చి 13 (నిఘా న్యూస్):** మున్నూరు కాపు మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగాదారుల సహకార సంఘం లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ల సమావేశం మయూరి రిసార్ట్ అత్వెల్లి మేడ్చల్ జిల్లాలో సంస్థ చైర్ పర్సన్ తెప్ప అరుణ పటేల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మున్నూరు కాపు మహిళా మాక్స్ సంస్థ ఉన్నత కార్యనిర్వాహన అధికారి సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయం అని వారు ఎండనక వాననానక పకృతి వైపరీత్యాలను తట్టుకుని పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలు రాక మధ్య దళరీల చేతిలో మోసపోతున్నారు అని ఆయన ఆవేదన చెందారు.మున్నూరు కాపు మహిళా మాక్స్ ద్వారా నేరుగా రైతుల దగ్గర ఉత్పత్తులను కోని నేరుగా వినియోగదారులకు అందించడం మధ్య దలారి వ్యవస్థ రూపుమాపే లక్ష్యంగా ఏర్పాటు చేసే లక్ష్యం తో ఏర్పడిందని అన్నారు. కేంద్ర కార్యాలయం కీసరలో ఏర్పాటు చేయాలనీ ఇన్ లెట్ ద్వారా కల్తీ లేని నిత్యావసర వస్తువులను ఏప్రిల్ లో వినియోగదారులకు అందించే పని ప్రారంభించాలి అని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమములో కడారు మహేశ్వరీ, రమేష్ పటేల్,పోరెడ్డి,జయ, శ్రీనివాస్ పటేల్, మట్టి మంజుల, బాలరాజు పటేల్, వేల్పుల మాదవి శ్రీనివాస్ పటేల్,చిందం ఇందిరా, మహేందర్ పటేల్, ఆకుల రాధికా, సతీష్ పటేల్, పర్వత సంధ్య సతీష్ పటేల్, మీడివెల్లి పూర్ణ సంపత్ పటేల్, ఉప్పు పద్మ రవీందర్ పటేల్, ఆవుల విజయ రామా రావు, అల్వారి శైలజ ప్రదీప్ పటేల్, ఇందూరి లత తురుపతి పటేల్, కోట్ల సింధూజ ప్రేమ్ కుమార్, పుటం శ్రీ దివ్య విజయందర్ పటేల్, బొజ్జ రాధికా రమేష్ పటేల్, మున్నూరు సావిత్రి జయపాల్ రెడ్డి, కొత్త ముక్తా బాయ్, కోట్ల వినోద్, జంద్రల్ మేనేజర్, మొగిలి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్

### అసెంబ్లీలో గుంతకండ్ల జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు నిరసన



**మోత్కూరు, మార్చి 13 (నిఘా న్యూస్):** అసెంబ్లీ సమావేశాల్లో సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీశ్ రెడ్డి ని సస్పెన్షన్ చేయడంతో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను మోత్కూరు బి.ఆర్.ఎస్ మండల,మున్సిపల్ పార్టీల ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎత్తిచూపుతూ, ఎన్నికల హామీలను అమలు చేయమని అసెంబ్లీలో అడిగినందుకు మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం హెయమైన చర్యఅని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్,పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకూబ్ రెడ్డి,తీపిరెడ్డి మేఘారెడ్డి,చిప్పలపల్లి మహేంద్రనాథ్, అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొండ సోమల్లు,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, రాంపాక నాగయ్య,బత్తిని తిరుమలేశ్, మాజీ ఎంపీటీసీ పానుగుళ్ళ విష్ణుమూర్తి,డివిఎంసి మెంబర్ దాసరి తిరుమలేష్, పురుగుల మల్లయ్య, కూరెళ్ళ పరమేష్,మొరిగాల వెంకన్న,దండ్ల కళ్యాణ్,చేతరాశి వెంకన్న, జిట్ట సాయి,అన్నాందాసు విద్యాసాగర్,బందేల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి సహకరించండి

### ఎమ్మెల్యేను కోరిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.దుర్గ లత



**శంషాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి పూల బోకెను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిని అనుసరించి చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.

## గ్లకోమా కంటి వ్యాధి పై అవగాహన

### కంటి వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ సునీత




**వికారాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** గ్లకోమా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కంటి వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ సునీత వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లకోమా కంటి వ్యాధి వారోత్సవాలను పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని జిల్లా అంధత్వ నివారణ వైద్య విభాగంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, కంటి వ్యాధి వైద్య విభాగపు అధికారిణి ప్రొఫెసర్ పద్మ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాలు పైబడిన వారు గ్లకోమా కంటి వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలని సూచించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు గ్లకోమా కంటి వ్యాధితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## డీసీపీని సన్మానించిన జర్నలిస్టు యూనియన్ నేతలు



**భువనగిరి, మార్చి 13 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్ యాదాద్రి భువనగిరి జోన్ నూతన డీసీపీగా పదవి బాధ్యతలను చేపట్టిన అక్షాంష్ యాదవ్ ను గురువారం వారి జిల్లా కార్యాలయంలో తెలంగాణా జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి,పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ కాజా పసి యోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు శేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిమ ఆసుపత్రికి జిహెచ్ఎంసి వార్నింగ్

### నోటీసులు ఇచ్చినా 37 లక్షల ఆస్తి పన్ను కట్టని వైనం

### మూడు రోజుల్లోగా చెల్లించని పక్షంలో కఠిన చర్యలు




**కాచిగూడ, మార్చ్ 13 (నిఘా న్యూస్):** భారీగా ఆస్తి పన్ను బకాయి పడిన కాచిగూడ స్టేషన్ రోడ్ లోని ప్రతిమ హాస్పిటల్ కు జిహెచ్ఎంసి అధికారులు వార్నింగ్ ఇచ్చారు. ఆస్తి పన్ను చెల్లించాలంటూ అధికారులు పలుమార్లు నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో గురువారం హాస్పిటల్ కి వెళ్లి బకాయిపడిన రూ. 37 లక్షల ప్రాపర్టీ టాక్స్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాపర్టీ టాక్స్ తో పాటు ట్రేడ్ లైసెన్స్ ఫీజు కూడా పెండింగ్ ఉందని చెప్పారు. తొందరగా చెల్లించకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దీనికి స్పందించిన ఆసుపత్రి వర్గాలు మూడు రోజుల్లో మొత్తం బకాయి చెల్లిస్తామని ఒప్పుకున్నారు.

## హెూలీ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

**ఘట్ కేసర్, మార్చి 13 (నిఘా న్యూస్):** హెూలీ పండుగ వేడుకలపై ఆంక్షలు విధించిన రాచకొండ పోలీసులు. బహిరంగ ప్రదేశాలలో ఇష్టం లేని వ్యక్తులపై వాహనాలపై రంగులు రంగు నీళ్లు చల్లకూడదని, బైకులపై కార్లలో గుంపులు గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విగాతము కలిగించ కూడదని పోలీసులు హెచ్చరికలు జారీచేశారు. మార్చి 14వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మాంసం షాపులో బందు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు హైదరాబాద్ సైబరాబాద్ రాచకొండ పోలీస్ కమిషనర్ తెలియజేశారు.



పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రారంభం అయినా డిగ్రీ కళాశాలకు కు ఫర్నీచర్ ను అందజేయడం పై ప్రిన్సిపాల్ నారయణ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కొడంగల్ కాడ అధికారి వెంకట్ రెడ్డి తో కోరిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి ప్రత్యేక చోరవతో రూ.2 లక్షల విలువైన ఫర్నీచర్, కంప్యూటర్, ప్రింటర్, బీరువాలు, టెబుళ్ళు, కుర్చీలను డిగ్రీ కళాశాలకు అందజేసినట్టు తెలిపారు.వారికి ఈ సందర్భంగ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

*–మద్దూర్, మార్చి 13 (నిఘా న్యూస్):*

## నేడు చెంగిచెర్ల డిపోలో డయల్ యువర్ డీఎం



**ఘట్ కేసర్, మార్చి 13(నిఘా న్యూస్):** ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం ఆమే మాట్లాడుతు డిపో పరిధిలోని పలు రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రయాణికుల సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు శుక్రవారం సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల మద్య డిపో మేనేజర్ సెల్ నెంబర్ 78930 88433 నెంబర్ సంప్రదించాలని ఆమె కోరారు.

ుుుుుుుుుుుుుు–

68

పాఠశాలలో విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

బెల్లంకొండ మార్చి13, (నిఘా న్యూస్): మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో ఉన్న ఎంపీ పిఎస్ పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి బడి ఎదురుగా ఐదు అడుగుల మేర ఇంకుడు గుంతను గత రెండు నెలల క్రితం తీసి వదిలేశారు.నాటి నుండి నేటి వరకు ఆ గుంత వద్ద ఎలాంటి పనులు చేపట్టడం గాని ఆ గుంతను పూడ్చి వేయడం కానీ చేపట్టకపోవడంతో విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.గుంత వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయానికి గురవుతున్నారు. అంగన్వాడి పాఠశాలలో 15 మంది ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఒకటి రెండు తరగతులలో 15 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తీసిన గుంతను పూడ్చి వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు కోరుతున్నారు.

## సిపిఎం పోరుబాటను జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు



**వలిగొండ, మార్చి 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్చి 14వ తేదీ నుండి 28 తేదీ వరకు జరుగు సిపిఎం పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత, నేటి పాలకుల మొద్దు నిద్ర వల్ల బునాది గాని కాల్వ పూర్తిచేయక పోవడంతో మండలంలోని అనేక గ్రామాల్లో సాగు తాగునీరు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వరి పంట చేతికందే సమయంలో సుమారు 600 ఎకరాల పంట పొలాలు మండలంలో ఇప్పటికే ఎండిపోయాయని ఆందోళన వ్యక్తపరిచారు. ఈనెల చివరి వరకు లేదా ఏప్రిల్ లో ఇది మరింత ప్రమాదం పెరిగేందుకు అవకాశాలు ఉన్నాయని పాలకులు వెంటనే స్పందించి బునాది గాని కాల్వ ద్వారా సాగు నీటిని అందించి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం అందే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి కందడి సత్తిరెడ్డి అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం కూర శ్రీనివాస్,వాకిటి వెంకట్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్,కలుకూరి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య, భూమి మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు వ్యక్తికి ఏడేళ్ల జైలు 50వేల జరిమానా

**సంగారెడ్డి, మార్చ్ 13 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం తంగాడపల్లి గ్రామానికి చెందిన నాగులపల్లి వీరన్న(42) అనే వ్యక్తికి గంజాయి సాగుచేసిన కేసులో గురువారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ జిల్లా సెషన్ జడ్జి కే జయంతి నిందితుడికి ఏడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ. 50 వేల జరిమానాను విధిస్తూ తీర్పును వెలువరించారు.2020 సంవత్సరంలో త%శీ%గడపల్లి గ్రామంలో తన పంట పొలంలో ఇరవై ఒక్క గంజాయి మొక్కలను సాగు చేశారు.ఈ సమాచారం అందుకున్న సంగారెడ్డి స్టేషన్ సీఐ మధుబాబు గంజాయి మొక్కలను తొలగించి, స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. 2020 సంవత్సరం నుంచి నడుస్తున్న ఈ కేసులో గురువారం ఈ కేసులో తుది తీర్పును న్యాయమూర్తి వెలువరించారు. గంజాయి సాగు నిందితుడికి శిక్ష పడడంతో నిందితుడు నాగులపల్లి వీరన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సిహెచ్ రాములు జైలుకు తరలించారు. వరుసగా నాలుగు కేసుల్లో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టినటువంటి జె.మధు బాబు ఎక్సైజ్ సిఐని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమల హసన్ రెడ్డి తో పాటు డిప్యూటీ కమిషనర్లు హరికిషన్, కే ఏ బి శాస్త్రిలు అభినందించారు.

### ఎల్ఆర్ఎస్ ప్రక్రియను..

# త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్



**శామీర్ పేట, మార్చి 13 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించిన కలెక్టర్ గౌతమ్. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వార్డు ఆఫీసర్లతో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియపై ఆరాతీసి, ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ఏ విదంగా చేస్తున్నారు. మొబైల్ ఆప్ ద్వారా అప్లికేషన్ నంబరు, పేరు, మొబైల్ నెంబర్ మొదలగు వివరాల ద్వారా ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్దీకరణ కాపీలను వీలైనంత తొందరగా అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దాని వలన ప్రజల్లో నమ్మకం కలిగి మిగితా వారు కూడా రుసుము చెల్లించడానికి ముందుకొచ్చే అవాకారం ఉందని తెలిపారు. అప్లికేషన్లను క్రమబద్ధమైన మాపింగ్ చేసి ప్రతి ఒక్క వార్డు ఆఫీసర్లు నిర్ణీత వ్యవధిలో నిర్ధేశించిన ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 31లోగా క్రమబద్ధీకరణ రుసుము చెల్లించినట్లయితే ప్రభుత్వం 25 శాతం రాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలపాలని ఆ దిశగా జిల్లాలోని మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందిని కలెక్టరు ఆదేశించారు. ఈ క్రమంలో ప్రతిరోజు క్రమబద్దికరణ దరఖాస్తుల పై పురోగతిని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు కారణాలు తెలపాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్ లో వచ్చే ఫిర్యాదులను కూడా పరిగణలోకి తీసుకొని సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాంకేతిక సమస్యలద్వారా వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ ఈ ప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూలు చేసే ప్రక్రియ వేగవంతం చేసి నిర్ధేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి కార్పొరేషన్ పరిధిలో యూనిఫామ్ టాక్స్ పద్దతిని అమలు పర్చడానికి కృషి చేయాలనీ అందుకు కాను తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్బంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా కంచె నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ షబ్బీర్ అలీ, బాచుపల్లి ఎంఆర్ఓ ఫూల్ సింగ్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కవయిత్రి మొల్లమాంబ జీవితం ఆదర్శనీయం

### బీసీ వ్యిద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్




**ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 13 (నిఘా న్యూస్):** సంస్కృతంలో ఉన్న రామాయణన్ని పండితుల నుంచి సామాన్య ప్రజల వరకు అర్ధమయ్యే రీతిలో అచ్చమైన తెలుగులో రచించిన మహాఖ్యాతి మొల్ల మాంబకే దక్కుతుందని బీసీ వ్యిద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ అన్నారు. మొల్ల జయంతి సందర్భంగా ఓయు లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.కడప జిల్లాలోని నిరుపేద కుమ్మరి కుటుంబంలో 14వ శతాబ్దంలో జన్మించినదని అన్నారు. చిన్నతనం నుంచే రాముడిపై దైవభక్తి ఉండడం వల్ల రామాయణం రాయాలనే ఆలోచన భీజం బాల్యం నుంచే పడిందని అన్నారు. ఒక శూద్ర స్త్రీ రామాయణన్ని రాయడాన్ని కొన్ని వర్గాలు రచనలను జీర్ణించుకోలేక పోయారని ప్రతీ ఒక్కరికీ రామాయణం చేరడం మొల్లమాంబ కృషితోనే సాధ్యం అని, విద్య ఎవరి సొత్తు కాదని ఆ రోజ్జులోనే నిరూపించిన తొలి మహిళా రచయిత్రి మొల్లమాంబ అని విక్రమ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభంపాటి సత్యనారాయణ ప్రజా ప్రతి పొదిల్ల సతీష్, రాంబాబు ప్రజాపతి, రాము ప్రజాపతి, మనోజ్ కుమార్ బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించాలి



సిపిఎం నాయకులు కమిషనర్ కు వినతి

**ఘట్ కేసర్, మార్చ్ 13 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపల్ కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించాలని సిపిఎం పార్టీ కమిషనర్ కు వినతి. పోచారం మున్సిపల్ లో విలీనమైన గ్రామ పంచాయతీల కార్మికులకు జీతాలు ప్రతినెల ఐదవ తారీఖు లోపు ఇవ్వాలని పిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్. సవిత గురువారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ పంచాయతీ కార్మికులకు తక్షణమే జీతాలు ఇవ్వాలని వారు కోరారు. రెండు నెలల నుండి జీతాలు లేక వారి కుటుంబ పరిస్థితి మరుగున పడిపోయిందని వారు గుర్తు చేశారు. ప్రతినెల 5వ తారీకు లోపల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పిల్లల స్కూల్ ఫీజులు, వాయిదాల ప్రకారం ప్రతినెల డ్వాక్రా గ్రూపుల లో కట్టవలసిన డబ్బులు కట్టలేక నానా అవస్థలు పడుతూ, ఇంట్లో నిత్యవసర వస్తువులు లేక వారి పరిస్థితి అగమ్య గోచారంగా మారిందని కమిషనర్ కు తెలియజేశారు. వారికి ఇప్పటికే గ్రామ పంచాయతీ పద్ధతిలోనే జీతాలు ఇస్తున్నారని, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు కూడా ఇవ్వడం లేదని వారు కమిషనర్ ను ప్రశ్నించారు. అందాల్సిన ప్రకారంగా ఇవ్వకుండా దాటేస్తున్నారని అన్నారు. ఈ ఎస్ ఐ పి ఎఫ్ పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెనుగొండ అరుణ, బిక్షపతి, జంగయ్య, కృష్ణ, కనకరాజు, లింగం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురుషుల ప్రోత్సాహంతోనే మహిళల ఎదుగుదల

### రవీంద్ర భారతి వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులోని రవీంద్ర భారతి వేదికగా శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశిష్ట ప్రతిభ పురస్కారాలు 2025 అందజేత. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా రాంపల్లి దయార మాజీ సర్పంచ్ డాక్టర్ గంగి మల్లేష్, మిస్సెస్ యూనివర్స్ 2022 సృజన హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగి మల్లేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు, మహిళలకు విశిష్ట ప్రతిభ పురస్కారాలు 2025 అవార్డులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. మన దేశ మహిళలను గౌరవించుకోవడం భారతదేశ పౌరునిగా మాపై బాధ్యత ఉందన్నారు. మానవుని మనుగడకు, సృష్టికి మూలం మహిళను అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి మహిళా మంత్రులు సీతక్క, కొండ సురేఖ రావలసి ఉండగా అనివార్య కారణాలవల్ల రాలేకపోయారని తెలిపారు. ఈ సందర్భంగా మిస్సెస్ యూనివర్స్ 2022 సృజన మాట్లాడుతూ మహిళలు దేశంలో రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని, మహిళలు మరింత ముందుకు రావాలంటే పురుషుల ప్రోత్సాహం అవసరమని అని అన్నారు. మహిళలు సమాజంలో సేవలు చేయాలంటే కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉండాలని, సేవా కార్యక్రమాలు చేసే క్రమంలో సమయపాలన ఉండదు కాబట్టి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. మహిళా శక్తి ఎంత గొప్పదో మన హిందూ దేవతలను చూస్తేనే అర్థమవుతుందని, మహా శివుడు అంతటివాడే అర్ధనారి తత్వం ఎంత గొప్పదో కండ్లకు కట్టినట్టు చూపించబడిందని తెలిపారు. మహిళలు ఎంతో సమయస్ఫూర్తి తత్వం కలిగి ఉంటారని, మహిళలు ఓదార్పుకు సహనానికి గొప్ప మారుపేరని ఆమె అన్నారు. ప్రజాసేవలో ఉత్తమ మహిళ అని వివిధ రకాల అవార్డులు బహుమతులు ఎన్నో మాకు వచ్చాయని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కొమ్మూరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, నాయకులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



తెదేపా నాయకులు మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు గురువారం హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ రంగుల పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

*బెల్లంకొండ మార్చి 13 (నిఘా న్యూస్)*

## నాగారం మునిసిపల్ తైబజార్ వేలం పాట వాయిదా





**నాగారం, మార్చి 13 (నిఘా న్యూస్):** నాగారం తైబజార్ వేలం పాట ఈ నెల 19 కి వాయిదా వేసినట్లు కమిషనర్ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే నాగారం మున్సిపాలిటీ 2025-26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి తైబజార్ బహిరంగ వేలం పాటను గురువారం నిర్వహించగా ఇట్టి వేలం పాటలో ఎవ్వరూ పాల్గొన లేరని, అందు వలన తై బజార్ వేలం పాటను 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వేలం పాటలో పాల్గొనాలంటే రెండు లక్షల రూపాయలను మున్సిపల్ కమిషనర్,నాగారం పేరున డి.డి తీసి తేది 19వ తేదీ ఉదయం 11.30 గంటల లోపు కార్యాలయంలో సమర్పించి వేలం పాటలో పాల్గొనాలని నాగారం మున్సిపల్ కమిషనర్ కోరారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించండి

### ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు: ఎంఈఓ ప్రసాద్



**అశ్వారావుపేట, మార్చి 13 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం, అసుపాక ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్ఈఓ ప్రసాద్ రావు హాజరై మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలలో వారికోత్సవం జరపడం చాలా సంతోషకరం అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని కావునా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు.ఈ సందర్భంగా నారాయణపురం కాంప్లెక్ హెచ్ఎమ్ పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు అందిస్తున్నామని, ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని కావున పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు.అనంతరం గతంలో పనిచేసిన రిటైర్ ఉపాధ్యాయులు పుల్లయ్య ఇదే పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలలో ఉన్న పలుపురు పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాల్మన్, శ్రీదేవి, ఫణికుమారి, నాగలక్ష్మి, లక్ష్మి, రాజేశ్వరి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .



రామంతపూర్ లోని జన ప్రియ అపార్ట్మెంట్ లో అసోసియేషన్ తరపున గురువారం అర్ధరాత్రి కామ దహనం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఇందులో పిల్లలు ఇంకా పెద్దలు అందరు ఎంతో భక్తి శ్రద్ధలతో కామ దహనం చేశారు.

*–హైదరాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):*



మాజీ మంత్రి జలగం ప్రసాద రావు గురువారం అశ్వారావుపేట మండలంలోని గుమ్మడవల్లి పెద్దవాగు ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం సమీపంలో గల గంగానమ్మ ఆలయం ప్రాంగణంలో స్థానిక రైతులతో సమావేశం అయ్యారు. గత ఏడాది ఆగస్ట్‌లో వరదలకు ధ్వంసం అయిన ఈ ప్రాజెక్ట్‌ను ఈ నెల 17వ తేదీన సెంట్రల్ కమిటీ మెంబర్ హుస్సేన్ నాయక్ పెద్దవాగు ప్రాజెక్టును పరిశీలిస్తారని తెలిపారు.

– అశ్వారావుపేట, మార్చి 13 (నిఘా న్యూస్):

## కోస్గి పోలీసులపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు



**మద్దూర్, మార్చి13 (నిఘా న్యూస్):** ఉమ్మడి మద్దూర్ మండలం లోని అల్లీపూర్ గ్రామానికి చెందిన భాదితుడు ఎల్లప్ప ముదిరాజ్ సంఘం నేతలతో కలిసి కోస్గి సీఐ సైదులు ,మద్దూర్ ఎస్ ఐ విజయ్ కుమార్ లపై గురువారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు పిర్యాదు చేశాడు. గత నెల ఫిబ్రవరిలో గ్రామానికి చెందిన కావలి ఎల్లప్ప ప్రభుత్వ పాఠశాలలో తన తల్లి స్కావేంజర్ గా చేసిన జీతం డబ్బులను అడిగినందుకు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రమేశ్ రెడ్డి సీఐ, ఎస్ఐలతో విచక్షణా రహితంగా కొట్టించాడని మద్దూర్ పోలీస్ స్టేషన్ ముందు ముదిరాజ్ సంఘం,ప్రజా సంఘం నేతలతో కలిసి ధర్నా చేశాడు. సీఐ, ఎస్ ఐ లను వెంటనే సస్పెండ్ చెయ్యాలని పోలీస్ స్టేషన్ ముందు పలు ప్రతి పక్ష పార్టీల నేతలు కూడా మద్దతుగా డిమాండ్ చేశారు. భాదితుడు గత నెల విషయంపై నారాయణపేట జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ కు కూడా పిర్యాదు చేసినా ఇప్పటి వరకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ముదిరాజ్ సంఘం నేతలు ఆరోపించారు.సీఎం నియోజక వర్గంలో నిరుపేద ఓ సామాన్య వ్యక్తికి న్యాయం జరగడంలేదని అధికార పార్టి భలంతో మాజీ సర్పంచ్ రమేశ్ రెడ్డి, సీఐ,ఎస్ ఐ లాంటి వ్యక్తులపై చర్యలు తీసుకునేల న్యాయం కోసం మానవ హక్కుల కమిషన్ ను సంప్రదించామని బాధితుడు,ముదిరాజ్ సంఘం నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితుడు ఎల్లప్ప,కొడంగల్ తాలూకా ముదిరాజ్ సంఘం కార్యదర్శి నెల్లి రాములు, కొత్తపల్లి మండల అధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శి శివ శంకర్, ఓయూ విద్యార్థి భీంషన్, తదితరులు ఉన్నారు.

## గృహకల్పలో ఎన్జీవోల ఇఫ్తార్ విందు



**నాంపల్లి, మార్చి 13 (నిఘా న్యూస్):** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ, ప్రధాన కార్యదర్శి, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ అధక్షుడు డాక్టర్. ఎస్.ఎం.హుస్సాని ఆధ్వర్యంలో గృహకల్ప కార్యాలయం నాంపల్లిలో ఇఫ్తార్ విందు ఘనంగా ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పెద్దలు కోదండరామ్, అద్దంకి దయాకర్, ఫహీముద్దీన్ ఖురేషి, మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస్ వచ్చారు. కార్యక్రమంలో సుమారు రెండు వేల ఉద్యోగులు పాల్గొన్నారు. ఇఫ్తార్ కార్యక్రమంలో ఉద్యోగులకు ఫలహాలతో సహా భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర సంఘ నాయకులు, మహిళ ఉద్యోగులు, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, డాక్టర్ ముజీబ్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు. అతి కొద్ది సమయంలో ఏర్పాటు చేసి పిలవగానే విచ్చేసిన ఉద్యోగులందరికీ డా.ముజీబ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉద్యోగులకు రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని, తాను ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నంతకాలం కొనసాగిస్తానని తెలియజేశారు.

# నాకు రక్షణ కల్పించండి

- ప్రణయ్ మర్డర్ కేసు నిందితుల శిక్షకు వాదించిన దర్శనం నర్సింహ
- న్యాయవాది నరసింహను సన్మానించిన మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి



**మోత్కూరు, మార్చి 13(నిఘా న్యూస్):** మిర్యాలగూడ కు చెందిన ప్రణయ్ కులాంతర వివాహం చేసుకున్నాడనే అక్కసుతో కుల దురహకారంతో హత్య చెయ్యడం కోసం ఏకంగా ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొని, ఒక రాష్ట్ర హెూం మంత్రిని హత్య చేసిన వారితో, అనేక క్రిమినల్ కేసుల్లో,హత్యా కేసుల్లో పాల్గొన్న దోషులతో ప్రణయ్ ను అంతం చెయ్యడం కోసం సుపారీ ఇచ్చి హత్యచేసిన నిందితులకు ఒకరికి ఉరి శిక్ష,మిగిలిన వారికి యావజీవ శిక్ష పడేలా వాదించిన అడ్వకేట్ దర్శనం నర్సింహా ను గురువారం అయన నివాసంలో మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్,మంద నగేష్ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు,యాదాద్రి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏంతో ప్రతిష్టత్మకంగా ఈ కేసును ఎంతో నమ్మకంతో అడ్వకెట్ దర్శనం నర్సింహను స్పెషల్ పిపి గా ఈ కేసు వాదించడం కోసం అపాయింట్ చేస్తే దర్శనం నర్సింహా కి ఎన్నో ప్రలోబాలు చేస్తే లొంగక పోవడంతో చివరికి బెదిరింపులకు కూడా చేశారని, అట్టి విషయం తెలుసుకున్న ప్రభుత్వం తనకు 1o1 గన్ మెన్ ఏర్పాటు చేసి కేసు వాదించమని స్వేచ్ఛ భరోసా ఇవ్వడంతో తన వాదనలను చుసిన అమృత తండ్రి అత్మహత్య చేసుకోని చనిపోయారని,ఎస్సి.ఎస్టీల పక్షాన ఎంతటి కేసులైన,భారత రాజ్యాంగాన్ని రక్షించే వారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో వాదించే న్యాయవాదులు ఉన్నారని నిరూపించిన దర్శనం నర్సింహా కి తెలుగు రాష్ట్రాలల్లోనే కాదు యావత్ దేశంలోని కుల దూరహం కారులతో తనకు తన కుటుంబానికి ప్రమాదం పొంచి ఉందని తన ఇంటి దగ్గర శాశ్వత భద్రతతో పాటు తనకు సెక్యూరిటీని పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బునాది గాని కాలువ పనులు ప్రారంభించాలి

- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ఎమ్మెల్యే సాగదీత
- ప్రజా సమస్యలను విస్మరిస్తున్న పాలకులు



**మోత్కూరు, మార్చి 13 (నిఘా న్యూస్):** దశాబ్ద కాలంగా పాలకుల నిర్లక్ష్యంతో మోత్కూర్ మండలంలోని అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని,ఇప్పటికైన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు.ఆయన గురువారం మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఆత్మకూర్, మోత్కూర్,అడ్డగూడూర్ మండలాలకు సాగు,త్రాగు నిరందించే బునాది గాని కాల్వ పనులను పూర్తి చేసి,సాగు నీరు అందిస్తారని ఆశతో ప్రజలు ఎదిరి చూస్తున్నారని, ప్రభుత్వాలు,పాలకులు మారుతున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా ఉందని అన్నారు.ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయడంలో పాలకులు విఫలం అవుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బునాది గాని కాల్వ పనులను పూర్తి చేసెందుకు నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసి,ఆరు మాసాలు గడచిన ఇప్పటికి పనులు ప్రారభించలేదని,తక్షణమే పనులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు.మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి,డిగ్రీ కాలేజీ,రెవిన్యూ డివిజన్, బస్సు డిపో లాంటి అనేక ప్రజా సమస్యలు దశాబ్ద కాలంగా హామీలే తప్ప అమలుకు నోచుకోలేదని అన్నారు.గత ప్రభుత్వం కాలయాపన చేసి కాలం వెళ్ళతీసిందని,ఈ ప్రభుత్వం కూడ అదేవిధానం అవలంభిస్తుందని విమర్శించ్చారు.అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యల కోసం పనిచేసిన నాయకులు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఉంటారనే విషయాన్ని పాలకులు గుర్తించాలని అన్నారు.విమర్శలు,ప్రతి విమర్శలు మాని, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి, సమస్యల పరిష్కారాని స్థానిక ఎమ్మెల్యే తో పాటు, నాయకులందరు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,కురిమేటి యాదయ్య, పసునూరి చంద్రారెడ్డి,పానుగుల రమేష్ ఉన్నారు.

### పర్యావరణానికి హానికరం కానీ...

## సహజ రంగులతో హెూలీ ఆడండి

**కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం**



**కరీంనగర్,మార్చి 13(నిఘా న్యూస్):** నేడు జరుపుకోనున్న హెూలీ పండుగను సురక్షితంగా, బాధ్యతతో జరుపుకోవాలని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. హెూలీ పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ప్రజలకు కరీంనగర్ కమీషనరేట్ పోలీసులు, పోలీసుశాఖ తరపున కొన్ని సూచనలు జారీ చేసారు. చర్మానికి, పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను ఉపయోగించండి. నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకుందాం. ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్ర నేరంగా పరిగణించ బడుతుంది. మద్యం సేవించి వాహనం నడపకండి. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం చట్టవిరుద్ధం. ఈ పండుగ సమయంలో మీ అజాగ్రత్త రెండు కుటుంబాలలో మీ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబంలో విషాదం నింపవచ్చు. బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం. మర్యాదగా వ్యవహరించి, ప్రశాంతమైన వాతావరణంలో పండుగను జరుపుకుందాం. హెూలీ పండుగ జరుపుకున్న అనంతరం నదులు, చెరువులు, కుంటలు వద్ద స్నానాలకు వెళ్లడం, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు పొంచివుండి వాటిల్లో స్నానాలను ఆచరించే క్రమంలో ప్రాణాలను సైతం కోల్పోయిన సందర్భలున్నాయని, వీలైతే వెళ్ళక పోవడమే మంచిదని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో పోలీసుశాఖ వారి అత్యవసర ఫోన్ నంబర్ 100 కు డయల్ చేయండి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి. శాంతి భద్రతలకు భంగం కలిగించినా, ప్రజలకు అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే ఏ చర్యైనా తీవ్రంగా పరిగణించ బడుతుంది. ఈ హెూలీ పండుగ ప్రేమ, ఐక్యత, సంతోషాన్ని విస్తరించేలా జరుపుకుందాం. ఈ పండుగ మీ జీవితంలో ఆనందం ఐక్యత శాంతి, సమృద్ధిని తెచ్చిపెట్టాలని మనసారా కోరుకుంటున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు.

## సి ఎస్ ఆర్ నిధుల కోసం ఈసీఐఎల్ చైర్మన్ ను కలిసిన ఈటల



**కాప్రా, మార్చి13 (నిఘా న్యూస్):** ఈసీఐఎల్ కంపెనీ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్‌ను మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈసీఐఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ తో పలు సమస్యలు, సిఎస్ఆర్ ఫండ్స్ గురించి చర్చించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల అభివృద్ధి,సీసీ కెమెరాల ఏర్పాటు, అభివృద్ధికి నిధుల కోసం చర్చించడం జరిగింది. అలాగే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు మొదలైన విషయాలు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 19 లోపు... రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశం**



**ములుగు, మార్చి 13 (నిఘా న్యూస్):** జిల్లాలోని అన్ని మండలాల్లో ఈనెల 19వ,తేదీ లోపు ఓటర్ జాబితా సవరణ,ఇతర అంశాలపై, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్. మహేందర్ జి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కపౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎమ్మార్వో ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సింగపూర్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ టోర్నీకి ఎంపిక

**భారత సెయిలింగ్ జట్టులో రిజ్వాన్ లాహిరి, వినోద్**




**హైదరాబాద్, మార్చి 13 (నిఘా న్యూస్):** రాష్ట్రం నుంచి అంతర్జాతీయ టోర్నీకి సెయిలర్లు ఎంపికవ్వడం పట్ల తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ యాట్ క్లబ్ డైరెక్టర్ సుహీమ్ షేక్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ సింగపూర్ యూత్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే భారత జట్టుకు హైదరాబాద్‌కు చెందిన రిజ్వాన్ మొహమ్మద్ (పాట్టిగడ),లాహిరి కొమరవెల్లి (రసూల్‌పురా), వినోద్ దండు (నల్లగుట్ట) ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 14 నుంచి సింగపూర్ లోని నేషనల్ సెయిలింగ్ సెంటర్ లో జరిగే ఈ టోర్నీలో 25 దేశాల నుంచి 200మంది పాల్గొంటుండగా రిజ్వాన్,లాహిరి గోల్డ్ ఫ్లీట్ కోసం ఎంపికయ్యారని చెప్పారు. ఈ ఇద్దరూ అండర్-15 ఆప్టిమిస్ట్ క్లాస్ బోట్స్ విభాగంలో పోటీ పడతారు. ఈ టోర్నీలో భారత టీమ్ మేనేజర్‌గా హైదరాబాద్‌కు చెందిన ధరణి లావేటి వ్యవహరించ నుందన్నారు.

# వందేళ్ల పోరాటాల చరిత్ర సిపిఐ సొంతం

- సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపు నిచ్చిన తొలి పార్టీ సిపిఐ
- కార్యదర్శి కె.విజయ రాములు



**పెబ్బేరు, మార్చి13 (నిఘా న్యూస్):** భారతదేశంలో వందేళ్ళ ప్రజా పోరాటాల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు అన్నారు. మార్చి 23న జిల్లా కేంద్రంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ముఖ్య సమావేశంలో మాట్లాడారు. ముందుగా శత జయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభలో సిపిఐ పక్ష నేత కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భవించిందన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన తొలి పార్టీ సిపిఐ అన్నారు. బిజెపి పూర్వరూపం జనసంఘ్ అన్నారు. అనేక రూపాలు మార్చుకొని నేడు బిజెపిగా మారిందన్నారు. 1885లో జాతీయ కాంగ్రెస్ గా అవతరించిన కాంగ్రెస్ అనేక రూపాలు మార్చుకొని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అయిందన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి నేటి వరకు అదే పేరుతో కొనసాగుతోందన్నారు. స్వాతంత్ర పోరాటంలోకమ్యూనిస్టు యోధులు ప్రాణత్యాలు చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ కోసం పోరాడింది అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారన్నారు.

10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర దేశంలో ఏ పార్టీకి లేదన్నారు. 1952లో జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి నెహ్రూ కంటే అధిక మెజార్టీతో ఎంపీగా విజయం సాధించారని పేర్కొన్నారు. ఆనాటి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించింది కూడా రావి నారాయణరెడ్డి అని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంతో సంబంధం లేకుండా తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తూనే ఉందన్నారు.

ఘన చరిత్ర గల సిపిఐ శతజయంతి ఉత్సవాలు వనపర్తి జిల్లా కేంద్రంలో మార్చి 23న భగత్ సింగ్ జయంతి రోజున జరుపుకోవటం గర్వకారణం అన్నారు. పట్టణంలో భారీ ర్యాలీ, దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో గొప్ప సభ జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. సిపిఐ పోరాట ఉద్యమ స్ఫూర్తిని చాటాలన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, గోపాలకృష్ణ, ఎత్తం మహేష్, విష్ణు, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

### కొడంగల్ ఎత్తిపోతల

# భూసేకరణపై కలెక్టర్ సమీక్ష

**16 గ్రామాలకు సంబంధించి మొత్తం 379.07 ఎకరాల భూసేకరణ**




**నారాయణపేట, మార్చ్ 13 (నిఘా న్యూస్):** నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణ, కోస్గి రోడ్డు విస్తరణ పనులపై కలెక్టర్ రెవెన్యూ, నీటి పారుదల శాఖ, ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మక్తల్, నారాయణ పేట నియోజక వర్గాలలో భూసేకరణ ప్రక్రియను అధికారులు సమన్వయంతో చేపట్టాలన్నారు. భూసేకరణ ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని ఆమె అడిగారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ స్పందిస్తూ జిల్లాలోని మక్తల్, నారాయణ పేట నియోజక వర్గాల పరిధిలో మొత్తం 21 గ్రామాలలో 556ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉందని, ఇప్పటి వరకు 16 గ్రామాలలో భూసేకరణ గాను ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. అయితే ఆ 16గ్రామాలకు సంబంధించి మొత్తం 379.07 ఎకరాల భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందన్నారు.

మిగతా 5గ్రామాలలో భూసేకరణ ప్రాసెస్ లో ఉందని ఆర్డీవో రాంచందర్ నాయక్ తెలిపారు. అంతకుముందు కోస్గి రోడ్డు విస్తరణ పనులు ఎంతవరకు వచ్చాయని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా కోస్గి పట్టణంలో మొత్తం 228 వ్యాపార, నివాస గృహాలు విస్తరణలో పోతున్నాయని, వాటిలో 139 సొంత స్థలాలు, 89ఖాళీ స్థలాలు ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. వీరిలో కొంతమంది కోర్టును ఆశ్రయించారని చెప్పారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోస్గి రోడ్డు విస్తరణ పనులను ఎలాంటి వివాదాలు లేకుండా అర్హతను బట్టి నష్ట పరిహారం చెల్లించి ముందుకు వెళ్లాలని అవసరమైతే న్యాయ నిపుణుల సలహాలు తీసుకోవాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, ఆర్డీవో రామచందర్ నాయక్, ఆర్ అండ్ బి డీఈ రాములు, పిఆర్ ఈఈ హీర్యా నాయక్, ఇరిగేషన్ ఈఈలు ఉదయ్ శంకర్, బ్రహ్మానందం, డిఈఈలు సతీష్, సురేష్, కోస్గి తహ సిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, భూసేకరణ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com